గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 26 : : హైదరాబాద్, శనివారం 28-1-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

రాష్ట్ర స్థాయిలో కోళ్ళ ప్రదర్శన

హైదరాబాదు, జనవరి 27: ఫిబ్రవరి మొదటి వారంలో రాష్ట్ర స్థాయిలో కోళ్ళ ప్రదర్శనం విజయవాడలో జరుగుతుంది దీనిని ఆంధ్ర ప్రదేశ్ కోళ్ళపరిశ్రమ సంఘం వారు ఏర్పాటు చేస్తున్నారు ఈ సంఘానికి 1931 సంవత్సరానికై వి. ఆర్. జి. కె. ఎమ్. ప్రసాద్ (ముఖ్యులు) ఎన్నుకోబడినారు. రాజా రామదేవరావు మరియు [illegible] రాజా ఉపాధ్యక్షులుగాను వి. ఇంద్రాసేనారెడ్డి కోశాధికారిగాను [illegible] ప్రసాద్ గౌరవ కార్యదర్శిగాను ఎమ్. ఎ. ఖాన్ సంయుక్త కార్యదర్శిగాను ఎన్నికయినారు.

షెడ్యూల్డుకులాల తెగల అఖిలభారత సదస్సు

హైదరాబాదు, జనవరి 27: అఖిలభారత షెడ్యూల్డు కులాలు తెగల శాసన సభ్యుల రెండు రోజుల సదస్సుకు ఫిబ్రవరి 5 వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ సభలకు కేంద్ర రైల్వేల మంత్రి అధ్యక్షత వహిస్తారు. ఫిబ్రవరి 4 వ తేదీన ప్రధాని నెహ్రూ హైదరాబాదుకు వస్తున్నారు. షెడ్యూల్డుకులాలు తెగలసదస్సుకు 784 మంది శాసనసభ్యులు ఎం.పి. లు హాజరవుతున్నారు; వీరిలో 97 గురు మంత్రులున్నారు. మూడవ ప్రణాళిక భూసంస్కరణలు ఈ తెగలు కులాల ప్రయోజనాల రక్షణకు సంబంధించిన అంశాలు ఇందు చర్చింపబడగలవు.

రాష్ట్రపారిశ్రామికాభివృద్ధికి తొలినిర్ణాయకచర్య

'భారత జాతీయోద్యానానికి మనమంతా తోటమాలులం'

రిపబ్లిక్ సైనిక విన్యాసంలో గవర్నర్ శ్రీసచార్ ప్రబోధం

జంట నగరాల్లో అపూర్వ చైతన్యం

హైదరాబాదు, జన 27

జంటనగరాలలో రిపబ్లిక్ దినోత్సవాలు నిన్న మహావైభవంగా భారీయెత్తున జరిగాయి. ఉదయం రెండు ప్రాంతాలలోను ప్రభుత్వ కార్యాలయాలపైన, విద్యా సాంఘిక సంస్థలపైన త్రివర్ణపతాకాలు ఎగురవేయబడ్డాయి. కూడలి స్థలాలలో త్రివర్ణపతాకాల కట్టిన తోరణాలు ఆకర్షకంగా కనపడ్డాయి. రాత్రి వివిధ సంస్థల భవనాలు నయన మోహనముగా దీపాలంకరణ చేయబడింది.

జిల్లాలలో కూడ యీ మాదిరి అలంకరణలు పోలీసు కవాలు ప్రదర్శనాలు జరిగినట్లు వార్తలందాయి.

సైనిక విన్యాసం

ఉదయం రాష్ట్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ సికింద్రాబాదు పెరేడ్ మైదానంలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో జరిగిన సైనిక విన్యాస ప్రదర్శనంలో సైనిక వందనం స్వీకరించారు. ఈ ప్రదర్శనంలో వైమానిక పదాతిదళాలు, రాష్ట్ర పోలీసు అగ్నినిర్వాపక సిబ్బంది యన్. సి. సి బృందాలు పాల్గొని రాష్ట్ర గవర్నర్‌కు వందన సమర్పణ చేశాయి. జిల్లాలలో కూడ యీ మాదిరిగానే జరిగిన ప్రదర్శనాలలో కలెక్టర్లు వందన స్వీకారం చేశారు. ప్రదర్శనంలో కమాండర్ లెఫ్టినెంట్ కర్నల్ యం. సి. దర్వాల్ (ఎ. ఒ సి) ఇ. యం. యీ కేంద్రానికి చెందిన ఒ. డి. సురైలు ప్రథమ ద్వితీయులుగా నిలబడి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఎ. సి. సి; ఇ. యం. యి; వైమానిక, పోలీసు శాఖలకు చెందిన బ్యాండ్లు జట్లు తమ విధులను నిర్వహించాయి.

ప్రశంసాపత్రకాల బహుమతి

గవర్నరు పెరేడ్ మైదానమునకు చేరగానే ఆయనకు పెరేడ్ కమాండర్ స్వాగతం చెప్పి వందన స్వీకారం చేసే చోటికి తీసుకు వెళ్ళారు. విన్యాస ప్రదర్శనాలు వందన సమర్పణ ముగిసిన తర్వాత రిపబ్లిక్ ఉత్సవాల సందర్భంలో పేర్కొనబడ్డ రాష్ట్రపతి యొక్క పోలీసు, అగ్నిసర్వాపక దళాల పతకాలను పొందినవారి పేర జాబితా ప్రకటించబడింది.

ఉద్యోగ విధులలో ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు విశాఖపట్నం జిల్లా ఉత్తర ప్రాంతానికి చెందిన 861 నెంబరు పోలీసు ఉద్యోగి శ్రీ కె. జగన్నాథరాజుకు రాష్ట్రపతి పోలీసు పతకం లభించింది. ప్రెసిడెంటు పోలీసు ఫైర్ సర్వీసు పతకం అమోఘమైన సేవ చేసిన అదనపు ఇన్సు పెక్టరు జనరల్ శ్రీ శివకుమార్ లాల్‌కు యెన్నదగిన కృషి సల్పినందుకు హైదరాబాదు నగర డిప్యూటీ కమీషనర్ జనాబ్ అబ్దుల్ సలాంఖాన్ ఐ పి ఎస్‌కు స్థానికఫైర్ సర్వీసుల అడిషనల్ డైరెక్టర్ శ్రీ యం. రంగారెడ్డి, రిటైర్డు సి. ఐ. డి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ రామకోటారెడ్డి సేవ పరిశోధన శాఖకు చెందిన పోలీసు యిన్సు పెక్టర్ శ్రీ యం. వెంకటరత్నంనాయుడు ప్రస్తుత అవినీతి నిరోధక శాఖకు చెందిన శ్రీ ఎన్. నాగేశ్వరరావు సి. ఐ. డి సేవశాఖకు చెందిన యిన్సు పెక్టర్ శ్రీ టి. వి. సుబ్రహ్మణ్యం ప్రభృతులకు రాష్ట్రపతి పతకాలు లభించినవి.

సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో గవర్నర్ శ్రీ సచార్ రిపబ్లిక్ ఉత్సవ సైనికవిన్యాసంతిలకించి గౌరవవందనం స్వీకరించారు. (దిగువచిత్రం) ఫైర్ సర్వీసు డైరెక్టర్ సయ్యద్ సయీద్ హసన్‌కు గవర్నర్ ప్రశంసాపతకం బహూకరించారు.

పంజాబీ సూబాపై మధ్యవర్తిత్వం

చండీఘర్, జనవరి 27

పంజాబీ సూబా సమస్యను స్వతంత్రపార్టీ, ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీ నాయకులతో కూడుకున్న మధ్యవర్తిత్వానికి నివేదించాలని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడొక ప్రతిపాదన చేశారు. ఈ మధ్యవర్తులు ఇచ్చేతీర్పునకు తాము కట్టుబడి ఉండగలమన్నారు.

పంజాబీ సూబా వివాదంలో ప్రధాని నెహ్రూ గూడా ఒక పార్టీ కావున తాము నెహ్రూ మధ్యవర్తిత్వాన్ని అంగీకరించమన్నారు.

పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌కు ప్రారంభోత్సవం

ప్రజలు మరియు ప్రభుత్వ వాంఛితాలు నెరవేరాలని ప్రణాళికామంత్రి శ్రీరంగారెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్, జన 27

రు. 3 కోట్ల తొలి మూలధనంతో ఏర్పరచబడిన ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రణాళికల మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడే ప్రధానాశయంతో ఏర్పరచబడిన ఈ కార్పొరేషన్ స్వయముగా కొత్తపరిశ్రమల ఏర్పరచడం, కంపెనీల నిర్వహణ సంస్థగా పనిచేయడం అనుబంధ పరిశ్రమల యేర్పరచడం లాంటి కార్యకలాపాలు చేపట్టుతుంది. ప్రయివేటు వ్యక్తులు సంస్థలు ఏర్పరచే పరిశ్రమలలోనైనా వాని నిర్వహణ బాధ్యతలతో నిమిత్తం లేకుండా వాటాలకొనే అధికారం ఈ కార్పొరేషన్‌కు ఉన్నది. కార్పొరేషన్ పరిధిలో గనులు, ఖనిజముల ఉత్పత్తి, రసాయనిక పదార్థాలు, యంత్ర సామగ్రి వాణిజ్య పారిశ్రామిక ఉత్పత్తుల తయారీ విద్యుచ్ఛక్తి సరఫరా అమ్మకము మొదలగునవి కలవు.

ఈ కార్పొరేషన్ డైరెక్టర్ బోర్డు తొలి సమావేశములో ప్రసంగిస్తూ ప్లానింగ్ మంత్రి మన రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి మందకొడిగా అసంతృప్తికరంగా ఉన్నదన్నారు. ఇందుకు గల కారణాల పేర్కొంటూ భారత ప్రభుత్వానికి ఇక్కడ కొద్ది పరిశ్రమలు మాత్రమే ఉన్నవన్న విషయం తెలుపబడుతూనే ఉన్నదనీ, ఇందువల్ల హైదరాబాద్‌లో సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ ఏర్పాటుకుమాత్రంహామీలభించినదనితెలిపారు. రాష్ట్రపారిశ్రామికాభివృద్ధికి ప్రయివేటు పెట్టుబడులు తగినంతగా రానందు వలన తగు ప్రోత్సాహాన్ని ఇచ్చే ఉద్దేశంతో విస్తృతాధికారాల ఇస్తూ ఈ కార్పొరేషన్ ఏర్పరచబడిందని దీనివలన పరిశ్రమల స్థాపనకై పెట్టుబడి వాతావరణం అభివృద్ధి పొందగలదని తాము ఆశిస్తున్నటుల ప్రణాళికా మంత్రి అభిప్రాయపడినారు. ప్రభుత్వం మరియు ప్రజల వాంఛితాల ఈ కార్పొరేషన్ పూర్తి చేయాలని కోరారు.

కాగితం తయారీకి క్రొత్త పద్ధతి

కొలంబో, జన 27

కాగితం మరియు అట్టల తయారీకి ఉపయోగించే గుజ్జును సిద్ధం చేయడంలో తాముక్రొత్త విధానాన్ని కనిపెట్టినట్లు సిలోన్ సైంటిస్టు ఎస్. ఎస్. సిల్వా క్లెయిమ్ చేస్తున్నాడు.

తాను రూపొందించిన విధానము అతి తక్కువ వ్యయభారంతో కూడుకున్నదని గుజ్జును ఉడికించడానికి పట్టే నాలుగు గంటల సమయం ముప్పది నిముషాలకు తగ్గించవచ్చని ఈ పరిశ్రమకు అవసరమయ్యే ఆవిరిశక్తిలో 50 శాతాన్ని రసాయనిక ద్రవ్యాలలో ఇరువదిశాతాన్ని పొదుపు చేయవచ్చునని తెలుపుతున్నాడు ఈతను.

మంచు తుఫాన్ వల్ల 46 గురి మృతి

న్యూయార్క్, జనవరి 27

యునైటెడ్ స్టేట్సు యొక్క తూర్పుభాగంలో మూడింట రెండువంతులు మంచుఫానుకు గురై కనీసం 46 మంది మరణించారని తెలుస్తున్నది. ఈ తుఫాను దెబ్బ టెక్సాస్ నుండి అట్లాంటిక్ కోస్తా వరకు వ్యాపించినది.

త్రివేండ్రం కళాశాల విద్యార్థుల ప్రదర్శన

త్రివేండ్రమ్, జనవరి 27

వివిధ డిగ్రీ కోర్సులకు చెందిన ఇక్కడి యూనివర్సిటీ కళాశాల విద్యార్థులు నేడు తరగతులకు హాజరు కాలేదు సెషనల్ మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టడం పట్ల తమ నిరసనను తెలుపుతూ వీరు ఈ విధంగా చేశారు. వీరు కళాశాల ఆవరణలోను అతర్వాత సెక్రటేరియట్ గేట్ వద్ద ప్రదర్శనలు జరిపారు.

భారతీయ వంటకాలతో విందు

కొత్తఢిల్లీ, జనవరి 27

పూర్తి భారతీయ వంటకాలతో ప్రధాని నెహ్రూ నేడు ఎలిజబెత్ రాణికి ఆతిథ్యమిచ్చారు విందు ఇచ్చాడు. దీనికి దాదాపు 120 మంది అతిథులు హాజరయినారు, వీరిలో సిక్కిం మహారాజా గ్వాలియర్ మహారాజా నవానగర్ జామిసాహెబ్ మంత్రులు ఉన్నతాధికారులు కలరు.

'సీతారామరాజు చరిత్ర' ఆవిష్కరణ

భీమవరంలో లక్షన్నర ఖర్చుతో స్మారక చిహ్నస్థాపనకు ప్రయత్నం

హైదరాబాద్, జనవరి 27

దాదాపు ముప్పది ఆరేండ్ల క్రితం ఆంధ్రదేశంలో రంపపితూరి వీరుడుగా పేర్కొనబడ్డ దేశభక్తుడు, మన్యప్రాంతాల నాయకుడుగా మన్ననపొంది బ్రిటిష్ వారి తుపాకి గుండ్లకు ఎర అయిన విప్లవయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం నిన్న అధికారికంగా విడుదల చేసింది.

ఈ సందర్భంలో యేర్పాటు చేయబడ్డ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గ్రంథావిష్కరణ చేశారు. దీని గ్రంథకర్త శ్రీ ఎర్రమిల్లి నరసింహారావు. గ్రంథాన్ని ప్రభుత్వంచే నియమించబడ్డ అల్లూరి సీతారామరాజు స్మారక సంఘం ప్రచురించింది. ఈ సంఘానికి విద్యామంత్రి శ్రీ ఎస్.వి.పి. పట్టాభిరామారావు అధ్యక్షులు. సంస్థద్వారా మృతవీరునికి ఆర్హమైన స్మృతి చిహ్నాన్ని యేర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. శ్రీ సీతారామరాజు తన 27వ యేట పరాయిపాలకులతో పోరాడుతూ జీవితాన్ని దేశానికై నిరాజనంగా అర్పించిన ధీరుడు.

శ్రీ రాజు 1807 జనవరి 4 న విశాఖజిల్లా పండ్రెంకి గ్రామములో జన్మించారు. ఆయన చిన్నప్పటినుంచి యేకాంతంగా గడపాలని అభిలషించేవారు. కాని పరిస్థితులదృష్ట్యా 25 వ యేడు నడుస్తుండగా తిరుగుబాటు పురికొల్పే విప్లవకారుడుగా మార్పు చెందారు. దాని కారణం తనచుట్టూ వున్న పరిసరాల ప్రజలు పడుతున్న యిబ్బందులు, యెదుర్కొంటున్న సమస్యలు ఆయననిలాచేసినవి. ఆ ప్రాంతాలన్నీ కొండజాతులవారుండే భాగాలు. ఈ పరిస్థితులను గమనించి శ్రీ సీతారామరాజు యీ బాధల నుంచి అమాయక ప్రజానీకాన్ని విముక్తిచేయడానికి బ్రిటిష్ సామ్రాజ్య పాలకులపైకి తిరుగుబాటు పోరుసాగించటం వల్ల అధికారులు, ఆయనను పట్టిచెప్పిన వారికి 10 వేల రూపాయలు పారితోషిక మివ్వబడుతుందని ప్రకటించారు. 1924 వ సంవత్సరం మే 7వ తేదీన శ్రీ రాజు చెరువులో స్నానం చేస్తుండగా ఆయనపై అధికారులు తుపాకులు కాల్చి చంపి జయించగలిగారు. ఈ సంఘటన ఆరోజు ఉదయం 9 గంటలకు జరిగింది అని కథగా చెప్పబడుచున్నది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పి.డబ్ల్యు.డి. శాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, విద్యామంత్రి శ్రీ యస్.వి.పి. పట్టాభిరామారావు ప్రభృతులు దేశభక్తితో విప్లవకారుడుగా పోరాటములో తనువు చాలించిన అమరవీరుడు శ్రీ సీతారామరాజుకు జోహార్లర్పించారు.

ముందుతరాలవారికి గూడా ఈజీవిత కథ ఆకర్షించగలదని యుఖ్యమంత్రి తమ ప్రసంగములో అన్నారు.

సదస్సుకు విద్యామంత్రి అధ్యక్షత వహిస్తూ అల్లూరి సీతారామరాజు తెలుగునాడు చరిత్రలో అత్యుత్తమ స్థానాన్ని ఆక్రమించాడని పేర్కొన్నారు.

మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు చేసిన ఉపన్యాసంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో యీ ప్రముఖ విప్లవకారునికి లక్షన్నర రూపాయలను వెచ్చించి ఆయనవమరణరంగములో విహరిస్తున్న నాటి దృశ్యాన్ని ప్రతిబింబింపజేసే నిలువెత్తు విగ్రహాన్ని నెలకొల్పే ప్రయత్నం జరుగుతున్నదని వెల్లడించారు. ఈ సందర్భములో రాష్ట్ర ప్రభుత్వం విగ్రహము తయారుచేయుటకు లక్ష రూపాయలు విరాళముగా యిచ్చినదని. మిగతా మొత్తం ఆ ప్రాంత ప్రజలు భరిస్తారని ఆయన వివరించారు.

శ్రీ అల్లూరి సీతారామరాజు నివసించిన కొండల ప్రాంతంలో కొండజాతులవారి సౌకర్యార్థం ఒక వైద్యశాలను నిర్మించే ఆలోచనకూడ ప్రభుత్వ దృష్టిలో ఉన్నదని పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి సదస్సులో తెలియజేశారు.

అలీఘరు జిల్లాజైలులో కాల్పులు

నలుగురు ఖయిదీలమృతి, 67 గురికి గాయాలు

అలీఘర్, జనవరి 27.

నిన్న అలీఘర్ జైల్లో జైలుస్టాఫ్‌కు ఖయిదీలకు ఘర్షణ జరిగి చేయబడిన కాల్పులలో నల్గురు ఖయిదీలు మరణించారు. 67 గురుఖయిదీలు 13మంది జైలు సిబ్బంది గాయపడినారు.

పశ్చిమ బెంగాల్ ఆహార పరిస్థితి

కలకత్తా, జనవరి 27

గత సంవత్సరంతో పోల్చిచూస్తే ఈ ఏడు పశ్చిమ బెంగాల్‌లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 20 లక్షల టన్నులు పెరిగింది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు జనవరి 27

ప్రారంభం	32-16
ముగింపు	32-19

ఆంధ్ర కాంగ్రెస్ వర్గాలలో సామరస్య సాధన

ప్రధానినెహ్రూ ఆగమన అవకాశం వినియోగించుకోబడగలదు

మద్రాసు, జనవరి 27

తెలంగాణా ప్రాంతీయ సంఘం ఈమధ్యచేసిన ఆరోపణలకు సమాధానముగారాష్ట్రప్రభుత్వం త్వరలో ఒక శ్వేతపత్రాన్ని ప్రచురించే అవకాశం కలదని మంత్రివర్గ ప్రతినిధి నేడు సూచించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రస్తుత రాజకీయ స్థితిని ప్రధాని నెహ్రూ సామరస్యపూర్వకంగా చక్కబరచగలరని ఫిబ్రవరి 4వతేదీన రాబోయే ప్రధాని నెహ్రూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని రెండు వర్గాలతో మాట్లాడగలరని ఈ ప్రతినిధి తెలిపారు॥

మంత్రివర్గ విస్తరణలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జెట్టి స్వేచ్ఛను ఇచ్చినటులనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు గూడా మంత్రివర్గవిస్తరణవ్యవహారంలో కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు స్వేచ్ఛను యివ్వగలదని ఈ ప్రతినిధి తెలిపాడు. కృష్ణా గోదావరి జలాలపై 1951 ఒప్పందం అమలు జరుగాలనే రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నదన్నారు.

వైద్య సర్వీసుల అఖిల భారత సంస్థ కళాశాల

భవనాలకు బ్రిటిష్‌రాణి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జన 27

వైద్యసర్వీసుల అఖిలభారత సంస్థ కళాశాలా భవనాలకు యీ ఉదయం బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ ప్రారంభోత్సవము జరిపింది. 160 ఎకరాలమేరలో ఏర్పాటయిన ఈ భవనాలలో యేర్పడిన కాలేజీ ఆఫ్ యాలోకెల్ల ప్రప్రథమ వ్యవస్థ. ఇందులో పోస్టుగ్యాడ్యుయేట్ వైద్యవిద్యాబోధన, భారత దేశంలో వైద్య కళాశాలలకు పనికి వచ్చే అధ్యాపకుల శిక్షణ నిర్వహించబడుతాయి.

కొలంబో పథకము క్రింద న్యూజిలాండ్ ప్రభుత్వం 10 లక్షల పౌండ్ల ధనసహాయం యీ వ్యవస్థ ఏర్పాటునకై కావించింది. భవనాల నిమిత్తం మరో లక్షపౌండ్ల ధనం కూడా ఆనందంగా యివ్వబడింది. ఈ సంస్థ కొరకు అమెరికా టి.సి.ఎం. ద్వారా 25 కోట్లు, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ ద్వారా 25 లక్షలు కూడా అభించాయి.

వైద్యసర్వీసుల అఖిల భారత సంస్థ అధ్యక్షురాలు రాజకుమారి అమృత కౌర్, కేంద్ర వైద్య మంత్రి డి. పి. కర్మార్కర్‌లు బ్రిటిష్‌రాణి దంపతులకు స్వాగతమిచ్చారు. జలతారు పుష్పాలతో తయారయిన సర్టిఫికేట్లను రాణిదంపతులకు స్వాగత సమితి వారు వేశారు.

ఈసంస్థ భవనాలలో ఒకటి ఆసుపత్రి, వర్క్‌షాపు, హాస్టల్ సౌకర్యాలు ఉన్నాయి.

మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటి

రద్దు సక్రమచర్య కాబోదని తీర్మానం

హైదరాబాదు, జనవరి 27

గత సెప్టెంబర్ 12 న జరిగిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటి ఎన్నికను రాష్ట్రప్రభుత్వం రద్దు చేయదలచిన అది సక్రమమైన చర్య కాబోదని నేడు కార్పొరేషన్ అభిప్రాయపడినది.

ప్రభుత్వం ఈ స్టాండింగ్ కమిటిని ఎందుకు రద్దు చేయరాదో సంజాయిషీ ఇవ్వవలసినదిగా నోటీసు ఇవ్వడాన్ని నేడు కార్పొరేషన్ చర్చించి పై అభిప్రాయాన్ని వ్యక్తంచేసి తీర్మానాన్ని ఆమోదించినది.

చేతులెత్తడం ద్వారా మేయర్ స్టాండింగ్ కమిటి ఎన్నికల జరిపించడాన్ని కార్పొరేషన్ బలపరచినది. తీర్మానాన్ని ఎమ్ ఆర్. శ్యామ్‌రావు ప్రతిపాదించారు. నేటి సమావేశానికి డిప్యూటి మేయర్ శ్రీ రామారావు ఓకే అధ్యక్షత వహించారు.

మహాత్మునికి డిన్‌రస్కు జోహార్లు

వాషింగ్టన్, జన 27

"మహాత్మాగాంధీ గొప్ప నాయకుడు, సోదర జాతికి చెందిన ఉత్తమ దేశభక్తుడు" అని అమెరికా నూతన విదేశాంగ మంత్రి డీన్‌రస్కు నిన్న జోహార్లు సమర్పించారు.

మహాత్మా గాంధీ స్మారకార్థం అమెరికా ప్రభుత్వం విడుదల చేస్తున్న తపాలా బిళ్ళలకు ప్రారంభోత్సవం చేస్తూ డీన్‌రస్కు తాను విదేశాంగశాఖ మంత్రిగా యీ ఉత్సవంలో పాల్గొనగలుగుతున్నందుకు గర్విస్తున్నానన్నాడు.

మహాత్ముడికి జోహార్లు, మహాన దేశ ప్రపంచ చరిత్రలో శాశ్వతాలు కాగలవని డీన్‌రస్కు అన్నాడు.

దర్శించండి

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

నేడు, రేపు శనక ప్రదర్శనము

రాజధాని నగరంలోని విద్యాసంస్థలు వివిధ రాజకీయవర్గాలు ఆయా ప్రాంతాలలో ఉత్సవాన్ని జరిపాయి.

గవర్నర్ ప్రసంగం

భారతదేశ ప్రగతి విషయంలో బాపూజీ కన్నకలలు సఫలీకృతంచేయడానికి ప్రజలు తమ కలతలను తగ్గించుకొని దేశాభ్యుదయానికి ముందుకు రావలసిందని శ్రీ భీమ్‌సేన్ సచార్ ప్రబోధించారు.

దేశ పునర్నిర్మాణాన్ని గురించి రాష్ట్రగవర్నరు ప్రస్తావిస్తూ యిలా అన్నారు. ఆశ్చర్యకరమం తోటపెంపకంలాంటిదని తోటనుసంరక్షించే విషయంలో తోటమాలి ముందుభాగాన శ్రద్ధతో కృషిచేయాలి. అప్పుడప్పుడు పూలు పుష్పిస్తాయి. కాయకాచి పండ్లుసకాలానికొస్తాయి. అవిధంగానే దేశమనే తోటకు ప్రధాని శ్రీ నెహ్రూ పెద్దతోటమాలి అయన సర్వస్వతంత్రం అనే ఫలం సరిఅయిన పక్వదశలోకి తెచ్చేందుకు శ్రమతీసుకొని కష్టపడి కృషిచేస్తున్నారు. దేశంలో రిపబ్లిక్ అవతరించి పదేండ్లుగడిచింది. ఈమార్పుదృష్ట్యా ప్రజలమీద దేశానికై నిర్వహించవలసిన గురుతర బాధ్యతలు భారం యెక్కువైనవని అందరు గుర్తించవలసిన సమయమేర్పడింది. స్వతంత్రంవచ్చినప్పటినుంచి నేటివరకు దేశాభ్యున్నతికై ప్రజలు చేసిన సేవా నిరతి ప్రశంసనీయమని శ్రీ సచార్ పేర్కొంటూ యిక ముందుకూడ తమధర్మాన్ని నెరవేర్చగలరని ఆశిస్తున్నారు.

తోటలు వృద్ధిచెందడాని కెంతకాలం తీసుకొంటుందో అవిధంగానే దేశం అభివృద్ధికావడానికి అంతేగడువు తీసుకొంటుందన్నది గ్రహించి, ముందు తరాలవారు సుఖపడాలనే సంకల్పంతో యీవ్యవహారం నిర్వహించబడుతున్నదని గుర్తించి ప్రజలంతాపరస్పర వైరుధ్యాలకు, భిన్నాభిప్రాయాలకు లోనుకాకుండా ఒకేమాటమీద నిలబడి దేశశ్రేయస్సుదృష్ట్యా చిల్లర తగాదాలకాస్కార మివ్వకుండా మమేకంగా దేశపురోభివృద్ధికి పాటుపడాలని సచార్ విజ్ఞప్తిచేశారు.

గవర్నరు యింకా తమ ప్రసంగంలో పేదరికం రూపుమాపడానికి తీసుకొనే చర్యలను వివరించి అవి ఫలిస్తే దానితో స్వతంత్రమునకు చెల్లించవలసిన ముడుపుముట్ట చెప్పవచ్చునని చెప్పి రాష్ట్రపతి సందేశంలో తెలిపిన అమూల్యసలహాలను పాటించవలసిందని కోరారు.

రాత్రి హైదరాబాద్ రేడియో కేంద్రంనుండి కూడా గవర్నర్ రిపబ్లిక్ దిన సందేశాన్ని ప్రసారంచేశారు.

రాత్రి అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం అశేషప్రజానీకాన్ని ఆకర్షించింది. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రాష్ట్ర సమాచారశాఖ సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటుచేసింది. ఎగ్జిబిషన్‌లో బహిరంగ వేదికలనుండి కూడా హరికథ, బుర్రకథ, ఖవాలీ కార్యక్రమాలు జరిగాయి.

గాంధీభవనంవద్ద

నిన్న ఉదయం గాంధీభవన్ ఆవరణలో ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మంతెన వెంకట్రాజు జాతీయజండా ఎగురవేశారు. ఈసందర్భంలో హాజరైనవారిలో ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, వ్యవసాయ కార్మికశాఖలమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రభృతులు కలరు.

జండా ప్రతిష్ఠాపనచేస్తూ శ్రీరాజు రిపబ్లిక్ దినోత్సవ ప్రాధాన్యతను గురించి గతంలో సాగిన స్వాతంత్ర్యోద్యమాలలో కాంగ్రెస్ సంస్థ నిర్వహించిన పాత్రనుగురించి సుదీర్ఘంగా ఉపన్యసించారు.

పలుతావుల్లో

ఇసామియాబజారులోని జనతా కోపరేటివ్ కట్టుపని-కుట్టుపని కేంద్రం వద్ద విధాన పరిషత్ సభ్యులు శ్రీ ఎర్రం సత్యనారాయణ జాతీయజండా ఎగురవేశారు.

సుల్తాన్ బజార్ సర్కిల్ వద్ద రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వల్లూరి బసవరాజు త్రివర్ణపతాకాన్ని ప్రతిష్ఠించారు.

(నాలుగవ పేజీ చూడుడు)

లుముంబాను కలిసే పరిస్థితులుకల్పించాలి

కసావుబూకు హామర్షెల్డు కేబుల్

లియోపాల్డువిల్లి, జన 27

ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి డాగ్ హామర్షెల్డు ఒక కేబుల్ ద్వారా కాంగో అధ్యక్షుడు కసావుబూను హెచ్చరిస్తూ ఎగవేతపద్ధతులను మాని డిక్టేటర్షిప్‌లోఉన్న పాట్రిస్ లుముంబాను కలిసేందుకు సమితిసామరస్య సంఘాన్ని అనుమతించాలని కోరాడు.

అంతకుమునుపు సామరస్య సంఘం వారు లుముంబాను కలువదలచగా కటాంగా అధ్యక్షుడు షాంబే లుముంబా తన ఖైదీకాడనీ కసావుబూ ఖైదీ అతి శాను అనుమతించే వీలులేదనీ చెప్పివున్నాడు. లుముంబా ఎలిజబెత్‌విల్లి సమీపంలో ఎక్కడో నిర్బంధింపబడి వున్నాడు.

స్టాన్లివిల్లి, బుబూబర్గు, కటాంగాలు పర్యటించి తిరిగివచ్చిన సామరస్య సంఘం యిప్పుడు అనుమతితై కసావుబూను కోరగలదట. ఈసామరస్య సంఘం రక్షిణ కసై రాష్ట్రానికికూడా పోదలిచిందిగాని దాని అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న అల్బర్టులోంకీ తాను సంఘం అధ్యక్షుని మాత్రమే అనుమతిస్తానని తెలిపినందున ఆపర్యటన విరమింపబడింది. సామరస్యసంఘంలోని భారతసభ్యుడు శ్రీ రామేశ్వర్ రావు (ఎం.పి.) ఎన్నోకష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ తగురహకారం సుహృద్భావం లభించే పరిస్థితిలో సంఘం కృషి విజయవంతం కాగలదన్న ఆశాభావం వెల్లడించారు.

హామర్షెల్డు నిన్న మరోలేఖను ఓరియంటేన్ రాష్ట్రాధిపతిగా ఉన్న లుముంబా అనుకూలవ్యక్తి ఆంటోనీ గిజెంగాకు పంపుతూ అక్కడి అమానుష దౌర్జన్యచర్యలను విరమించాల్సిందిగా కోరాడు.

కివూ రాష్ట్రంలో సైనికులు కొందరు చిన్నచిన్నజట్లుగా ఏర్పడి దూరప్రాంతాల్లో నివసిస్తున్న యూరోపియన్‌లమీద కాంగోవారిమీద దౌర్జన్యాలు జరిపి పారిపోతున్నారనీ ఇలాంటి సైనికులు వెయ్యిమంది వరకూఉన్నారనీ వీరంతా లుముంబా అనుకూలురైనప్పటికీ వారికి ఇలా ప్రవర్తించుడని ఎవ్వరూ ఆదేశించలేదనీ కివూ రాష్ట్రంలోని సమితి నిర్వహణాధికారి ఫెర్గూసన్ ఫిడ్జెరాల్డు తెలిపాడు.

సమితి బలంమండి తనసేనల్ని ఉపసంహరించుకోవాలనికి మొరాకో తన నిర్ణయాన్ని నిన్న ప్రకటించింది.

పహిల్వాన్ పుత్రునకు పదేండ్ల కఠిన శిక్ష

హత్యానేరంపై ప్రిన్సిపల్ సెషన్స్ న్యాయమూర్తి తీర్పు

హైదరాబాదు, జన 27

హైదరాబాద్ ప్రఖ్యాత పహిల్వాన్ కుమారుడు సయ్యద్ బిన్ అలీకి హత్యానేరంపై 10 సంవత్సరాల కఠిన శిక్షను విధిస్తూ ప్రిన్సిపల్ సెషన్స్ న్యాయమూర్తి శ్రీ ఉమాపతిరావు తీర్పునిచ్చారు. హత్య, దొంగతనమునకు యత్నించాడనే మరో రెండు నేరాలవిషయమై వేరే న్యాయస్థానములందు ఇతనిపై కేసులున్నవట. గత ఏప్రిల్ 28 న తిలక్‌రోడ్ నందు నరసింహ అను నొక వ్యక్తిని ఇతడు కత్తితో పొడిచి హత్యచేసినందుకు పై శిక్ష విధింపబడినది.

13 వ మహాత్తర వారము
ఈగల్ ఫిల్మ్స్
సింగపూర్
తా: పమ్మికపూర్, పద్మిని, మెరియామన్న డె, కె. ఎస్. సింగ్.
సంగీతం :
శంకర్ జైకిషన్.
రాయల్ హైదరాబాదు.
ఆటలు: 3 30, 6-30, 9-30
—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

19 వ సంయుక్త వారము
రిపబ్లిక్ ఫిలిమ్స్ కార్పొరేషన్స్
కోహినూర్
తా: దిలీప్‌కుమార్, మీనాకుమారి జీవన్, కుమ్ కుమ్.
అశోక్ హైదరాబాద్
మనోహర్ సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-45 గం॥
మరియు రమేష్- నిజామాబాద్
భగవాన్‌దాస్ లక్ష్మీచంద్, సికింద్రాబాద్ వారి ద్వారా విడుదల.
Trupix)

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 35280
1961 జనవరి 28
శనివారము

లిపి సంస్కరణ సంఘ నివేదిక

తెలుగు లిపి సంస్కరణ సమస్యను విచారించుటకు రెండు సంవత్సరాల క్రింద నియమించిన సంఘము తుట్టతుదకు తన నివేదికను సమర్పించినట్లు కొన్ని వార్తలు తెలుపుచున్నవి. ఈ నివేదికలో యేమి సూచనలుగా వించబడినవో తెలియదు. ఈ విషయమై భిన్నమైన వార్తలు పత్రికలలో ప్రకటితమైనవి. అందుచేత, యీ సంఘము గావించిన సూచనలు ప్రకటించుట బాగుండగలదు. కొంత కాలము నుండి యీ సంఘములో సభ్యులైన మహాశయు లొకరు ఆంధ్ర కర్ణాటక భాషలకు యేకలిపి యుండవలెనని విపరీతమైన ఆర్భాటమును పత్రికలలో జేయుచున్నారు. ఒకవైపు యీ సంఘములో సభ్యత్వము కలిగి, మరొక వైపు యీ సంఘము నివేదిక ప్రకటితము కాకముందే, యీ విధమైన అట్టహాసముతో కూడిన ప్రచారము గావించుట వలన అనేక అనుమానాలు ఉత్పన్నమగుచున్నవి. అందుచేత యీసంఘము గావించిన సూచనలు ప్రకటితము కావలసిన అవశ్యకత యెంతయో కలదని యీ సందర్భమున మేము ఉద్ఘాటించుచున్నాము.

మాకు తెలిసినంతవరకు యీ సంఘము యొక్క ప్రధాన కర్తవ్యము తెలుగు లిపిలో చేయవలసిన సంస్కరణలను సూచించుట మాత్రమే. ఇట్లు సూచించనప్పుడు తెలుగు లిపి అందము చెడిపోకుండునట్లుగా శ్రద్ధ వహించవలసి యుండునని స్వయముగా విద్యామంత్రిగారే శాసనసభలో తెలిపియుండిరి. నేటి అవసరాల దృష్ట్యా తెలుగుకు మంచి పైపు సౌకర్యము, సంక్షిప్త లేఖన సదుపాయము అవసరమైయున్నవి. ఈ అవసరాలను దీర్చుటకొరకే తెలుగు లిపిలో సంస్కరణలు ఉద్దేశించబడినవను సత్యమును యీ సందర్భమున మనము గుర్తించవలసి యుండును. ఈతత్క్షణ అవశ్యకతను విస్మరించి తెలుగు కర్ణాటకలకు యేక లిపి సమస్యలలో చిక్కుకొనుట సమంజసము కాజాలదు. ఇదువలన యే సమస్యలుగూడ పరిష్కారము కాజాలవు. అంతే కాదు, ఉభయ భాషలకు యేక లిపిని రూపొందించు బాధ్యతను తీసికొనుటకుగాని, ఆ విషయమై సూచన గావించుటకుగాని, యీ సంఘము కన్న విశాల ప్రాతిపదిక కలిగి, ఉభయ భాషల మరియు ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులతో కూడిన సంఘము అవసరమై యుండును. కావున, ప్రజలలో వ్యాపించి యున్న అనుమానాలను తొలగించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్పష్టమైన ప్రకటన గావించుట అవసరము.

ఒకటికన్న యెక్కువ భాషలకు యేకలిపి కావలెనను సమస్యను పరిమితమైన దృక్పథముతో ఆలోచించుట సరియైన పద్ధతికాజాలదు. ఈ సమస్యను నిజానికి దేశ సమైక్యతా దృక్పథముతో ఆలోచించవలసి యుండును. భావనగర్ కాంగ్రెస్ మహాసభలో చేయబడిన తీర్మానమునందు అన్ని రంగాలలో దేశ సమైక్యతా దృక్పథమును అభివృద్ధి చేయుటకు కృషి చేయవలెనని ఉద్ఘాటించబడినది. ఈ కృషికి దేశభాషలన్నింటికి యేకలిపి చక్కని దోహదముగావించగలదని చెప్పవచ్చును. ఇటువంటి పరిస్థితులలో యే రెండు భాషలకో యేక లిపిని రూపొందించుకొనుట వ్యర్థ ప్రయాస, వృథా ప్రయత్నము; అనవసరమైన కాలక్షేపము; కావున, దేశభాషలన్నింటికిని దేవనాగరి లిపినో, లేక రోమన్ లిపినో అనుసరించు సమస్యను గూర్చి ఆలోచించి, తగు చర్యలను దీసికొనుట బాగుగా నుండగలదు. ఇందువలన అనేక సమస్యలు పరిష్కారము కాగలవు. ఎవరో కొందరువ్యక్తుల ప్రయోజనాలకు,ఉద్దేశాలకు వినియోగపడునట్లుగా లిపి సమస్యలు పరిష్కారము కాజాలవని యీ సందర్భమున మనము గుర్తించవలసి యుండును.

రష్యా నిర్బంధంనుండి ఇద్దరు అమెరికన్ వైమానికుల విడుదల

ఉభయదేశాల సంబంధాల్లో మార్పునకు నాంది అని వ్యాఖ్యానం

వాషింగ్టన్, జన 27

గత జులైలో అమెరికా గూఢచారి విమానం ఆర్ బి-47ను రష్యా కూల్చినప్పుడు పట్టుబడిన ఇద్దరు అమెరికన్ వైమానికులను రష్యా ప్రభుత్వం 26వతేదీన విడుదలచేసింది. వారిద్దరు వాషింగ్టన్ చేరుకుంటున్నారు.

అమెరికన్ వైమానికుల విడుదలను నిన్న విలేకరులగోష్ఠిలో అమెరికా నూతనాధ్యక్షుడు కెన్నెడీ ప్రకటించాడు. ఈచర్య రష్యా అమెరికా సంబంధాల మార్పునకు నాందిగా పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

నిన్న రష్యాప్రభుత్వం అమెరికన్ వైమానికుల్ని విడుదలచేస్తూ ఉభయదేశాల సంబంధాల్లో కొత్త దశను నిర్మించేందుకు తాము సుముఖంగా కృషిచేస్తున్నామనీ యిందుకిదినిదర్శనమనీ ప్రస్తావించింది.

హరిజన గిరిజన శాసనసభ్యుల సమ్మేళనం

ప్రతినిధులకు రైల్వేసౌకర్యాలు

హైదరాబాద్, జనవరి 27

సికింద్రాబాదు పెరేడ్ గ్రౌండ్లలో వచ్చే నెల 4 న ప్రారంభము కానున్న అఖిలభారత హరిజన గిరిజన వెనుకబడ్డ జాతులు శాసనసభ్యుల మహాసభల సందర్భములో అదనముగా బోగీలను పరిసర ప్రాంతాలకు తిరిగే రైళ్ళకు అధికారులు తగిలిస్తారని తెలుస్తున్నది.

మహాసభలను ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభిస్తారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ జగజీవనరాం అధ్యక్షత వహిస్తారు.

మైసూరు, కలకత్తా, విజయవాడ, బొంబాయి, మద్రాసు,ఢిల్లీ,పంజాబ్, మధ్య, ఉత్తరప్రదేశ్‌లు మొదలైన దేశములోని దూరపు ప్రాంతాల నుంచి సమ్మేళనమునకు వచ్చే ప్రతినిధులకు రైలు ప్రయాణాలు చేయడానికి అనువైన ఏర్పాట్లను రైల్వేశాఖ చూస్తున్నది.

మొన్నహిల్ ఫోర్టు సమీపములోని శాసనసభ్యుల కొత్తవసతి గృహములో జరిగిన అహ్వాన సంఘ సంయుక్తసమావేశములో సమ్మేళన ప్రతినిధుల రాకపోకలకు సంబంధించిన రైల్వే ఛార్జీల కన్‌సెషన్‌ల విషయములోచర్చలు జరిగి వాటిపై నిర్ణయాలుతీసుకోబడినవి

ప్రధానిరాకకుముందే ఐక్యతాసాధన

రాష్ట్రంలోని వర్గాలకు శ్రీనంబూరు శ్రీనివాసరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జన 27

ఆంధ్రప్రదేశ్ హరిజనశాసనసభ్యులు శాసనసభకార్యవర్గసభ్యులుశ్రీనంబూరి శ్రీనివాసరావు యిలావిజ్ఞప్తి చేస్తున్నారు:

"సుమారు యేడాదినుంచి ఆంధ్ర కాంగ్రెస్ రాజకీయాలలో తలెత్తిన అంతర్గత ఆకాంక్షనీయపరిణామాలను ప్రాజ్ఞులుగాని, ప్రజలుగాని మెచ్చటం లేదు ప్రస్తుతపు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులదృష్ట్యా వివిధరాజకీయ వర్గాలతోసహా సంఘటితంకానే మాతృదేశాన్ని రక్షించుకోవలసియున్న యీసమయంలో ముఖ్యరాజకీయులు పరిణతుల విచారకరం. ప్రజాస్వామ్యంలో కలతలురావటం పరిపాటి అయినప్పటికిని అవి క్రమిమించి రాగానవడటఅదురదృష్టసంఘటనలలో నొకటి. లోకశాంతికి ఐక్యతకు మార్గదర్శియైన ప్రధాని నెహ్రూజీ వచ్చే నెల 4, 5 తేదీలలో హైదరాబాద్‌కు రావడానికి ముందే రాష్ట్ర కాంగ్రెస్‌లోని రెండువర్గాలు ఆత్మపరిశీలనచేసుకొని దూరదృష్టితో కలతల అంతరాలు పరిష్కారం కావడానికి మధ్యవర్తికి స్థానం కల్పించకుండా భేదాభిప్రాయములుకామన్న భావాన్ని ఐక్యతాకానుకగా ప్రధాని కందచేయవలసిందని, రాష్ట్ర పేరు ప్రతిష్ఠలకు భంగం కలుగకుండా వ్యవహరించవలసిందని సోదరసభ్యులను అభ్యర్థిస్తున్నాను.

నాల్గవతరగతి ఉద్యోగుల మహాసభ

రిపబ్లిక్ దిన నిర్ణయానికి ముఖ్యమంత్రి హర్షం

హైదరాబాద్, జన 27

రాష్ట్ర ప్రభుత్వ సచివాలయావరణలో జరిగిన నాల్గవతరగతి ఉద్యోగులసభ సందర్భంలో నిన్న మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య జాతీయ జండా వెగురవేస్తూ యీ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించుకొనేందుకు సమ్మెలకు దిగకుండా సంప్రదింపులద్వారా వాటిని తొలగించుకొనుటకు కృషిచేయుటకు నిశ్చయించటం యీసమయంలో ఆనందాన్నిస్తున్నదనిదీనినియితరవర్గాలుకూడ అనుసరిస్తే బాగుంటుందని సలహా యిచ్చారు. పరిపక్వత సిబ్బంది తమ విధులను నిర్వహిస్తూ దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించటం వారి కనీస ధర్మం. వారు సమ్మెలకు దిగటం, జాతీయప్రభుత్వం తలపెట్టిన అభ్యుదయ కార్యక్రమాలకు తద్వారా సాధించ సంకల్పించిన సోషలిస్టు వ్యవస్థకు సహాయ నిరాకరణ చేసినట్లే కాగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. ప్రజలుకూడ పరిస్థితు లను గమనిస్తూ విషయాలను సరిగా అవగాహన చేసుకొంటూ సకాలంలో సహకారం చేయడానికి సన్నద్ధులై ఉండాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

సభకుముందు నాల్గవతరగతి ఉద్యోగుల సంస్థ అధ్యక్షులు మహమ్మద్ ముర్తుజా ఈసిబ్బందికి చెందినసంఘాన్ని గుర్తించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. భద్రయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

షాద్‌నగర్‌లోపోస్టాఫీస్ గుమస్తాకు శిక్ష

హైదరాబాద్, జనవరి 27

షాద్‌నగర్‌లోని సబ్‌పోస్టాఫీస్‌లో గుమస్తాగా పనిచేస్తున్న శ్రీ భాజా గౌస్ మొహియుద్దీన్ అనే గౌస్‌ద్దీనుకు ఒక సంవత్సరము కఠిన శిక్ష, రూ. 15 ల జరిమానా, జరిమానా వాసెల్లించకపోతే ఒక వారము కఠినశిక్ష విధించారు. జాతీయ ప్రణాళికా సేవింగ్సు సర్టిఫికేట్లను సొమ్ము చేసుకోదలచిన వారివద్దనుంచి ఎనిమిదణాలనుంచి అయిదు రూపాయల వరకూ ఆయనలంచంపుచ్చుకున్నారు.

విజయవాడలో దక్షిణ రైల్వేలో ఫిట్టర్‌గా పనిచేస్తున్న వెంకటచలం కుమారుడు శ్రీమూరీడువీరాస్వామిని శిక్షించారు. అయితే రూ. 200 లకు బాండు వ్రాసి, సత్ప్రవర్తన హామీ యిచ్చి, అంతే మొత్తానికి మరోహామీ యిచ్చిన తరువాత అతనిని విడుదల చేశారు. తాను పాపయ్య కుమారుడు మునుకుర్తి వెంకటేశ్వర్లునని చెప్పి, గుణదల సి ఎమ్ ఎస్. స్కూలు హెడ్ మాస్టరు యిచ్చినట్లుగా ఒక దొంగ స్కూలు సర్టిఫికేటును విజయవాడలోని దక్షిణ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటుకుచూపి విజయవాడలో దక్షిణ రైల్వేలో రైలుపెట్టెల క్లీనరుగా ఉద్యోగము సంపాదించడము అతను చేసిన నేరము.

భారతప్రభుత్వ దేశీయాంగ మంత్రిత్వశాఖ కాలూకు ప్రత్యేక పోలీస్ శాఖ హైదరాబాదు బ్రాంచి యీ కేసులను దర్యాప్తు చేసింది.

భారత రాజధానిలో అపురూప దీపావళి

రిపబ్లికు దినోత్సవ విశేషాలు

న్యూఢిల్లీ, జన 27

యావద్భారతదేశంలోనూ నిన్న రిపబ్లిక్ ఏకాదశ ఉత్సవం వైభవోపేతంగా ఉత్సాహోత్సాహంతో జరిగినది. భారత రాజధాని నగరం ఢిల్లీలో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ సైనిక, నౌకా, వైమానిక దళాల విన్యాసంలో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సైనిక విన్యాసం, శకట ప్రదర్శనలను బ్రిటిష్ రాణి ఎలిజబెత్, డ్యూక్ ఆఫ్ ఎడింబరోలు కూడా సందర్శించారు. వందన వేదికనుండి ఎర్రకోటవరకుగల 6 మైళ్ళ దూరంలోను క్రిక్కిరిసిన ప్రేక్షకులు 25 లక్షల మంది యీ ఉత్సవాన్ని తిలకించారు.

ఢిల్లీ నగరంలోని ఇతర ప్రజా సంస్థలు, విద్యా సంస్థలు కూడా జరిపిన రిపబ్లిక్ ఉత్సవాల్లో నాయకులు పాల్గొని జండా వందనాలు స్వీకరించారు. (పెరెడ్ వివరాలు వేరుగా ఇవ్వబడినవి.సం॥) రాత్రికనువిందుగా ఢిల్లీనగరం విద్యున్మండితం కావించబడింది. రెండోరోజునసన్న రాష్ట్రపతి కావించిన రిపబ్లిక్ విందుకు 8వేల మంది హాజరయ్యారు. రాత్రి ప్రొద్దుపోయేవరకూకూడా కన్నాట్ సర్కస్, జనపథ్, పార్లమెంటు వీధులు ప్రజలతో క్రిక్కిరిసి ఉన్నాయి రాష్ట్రపతి భవనం, ఇతర ప్రభుత్వ భవనాలు, సెక్రటేరియట్ భవనాలు జ్యోతిర్మాలామండితములై ఢిల్లీనగరానికి అపూర్వశోభనుచేకూర్చాయి. బ్రిటిష్ రాణి దంపతులు గత రాత్రి కామన్వెల్తు దేశాల హైకమీషనర్లు ఇచ్చిన విందుకు హాజరయ్యారు. ఆ విందు ఏర్పాటైన హైదరాబాదు భవనం, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ భవనాలు, ఎ. ఐ. ఆర్. భవనాలు కూడా దీపాలంకరణతో శోభిల్లాయి. రిజర్వుబ్యాంకు భవనానికి ముందు లక్ష్మీదేవి విగ్రహం శోభాయమానముగా విద్యుదలంకృతంగానిలుపబడింది. వలయాకృతిలోని పార్లమెంటు భవనం విద్యున్మాలగా భాసించింది.

నిన్న ఉదయం రిపబ్లిక్ దినోత్సవ విన్యాసంలో రాష్ట్రపతి డా॥ ప్రసాద్ రెండు గంటలకుపైగా హాజరై ఉన్నారు. ప్రధాని శ్రీ నెహ్రూ రాష్ట్రపతిని బ్రిటిష్ రాణిదంపతులను, ఉపరాష్ట్రపతినిఆహ్వానించారు. రాష్ట్రపతి భవన మార్గమంతా వేలాదిత్రివర్ణ పతాకాలతో శోభిల్లింది.

ఇతర కేంద్రాల్లో

మహారాష్ట్ర రాజధానిగా బొంబాయి నగరం రిపబ్లిక్ దినోత్సవాల్ని అత్యంత వైభవంగా జరుపుకున్నది. నిన్న ఉదయం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం (18న్నర అడుగులు) ముఖ్య మంత్రి శ్రీ చ్యవన్‌చే ఆవిష్కరింపబడింది. గేట్‌వే ఆఫ్ ఇండియా ముందు యీ విగ్రహం ప్రతిష్ఠాపించబడింది. ఈ సందర్భంలో మహారాష్ట్ర జానపద సంగీతనృత్యములుప్రదర్శించబడ్డాయి. బొంబాయి ఎ. ఐ. ఆర్. కేంద్రంనుండి గవర్నర్ శ్రీ ప్రకాశ్ దేశ పరిరక్షణకు సమైక్యతను సాధించాలని ఉద్బోధించాడు, మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురాం మేధీ సహకారమే నేటి ఉత్తమ విధానమని దేశ విజయానికదేసూత్రమని రిపబ్లిక్ సందేశంలో పేర్కొన్నారు. అసైక్యతాకారణానికి కట్టుబడువారదని ఆయన హెచ్చరించారు' గిండీలోని రాజ భవన్‌లో నిన్న సాయంత్రం ఆయన విందు చేశారు.

కలకత్తాలో అతివైభవంగాసాగిన సైనిక విన్యాసంలో పాల్గొని గవర్నర్ పద్మజా నాయుడు వందనం స్వీకరించారు. ఉత్తర కలకత్తా జిల్లా కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో పలువురు నాయకులు పాల్గొని పంచవర్ష ప్రణాళికల విజయానికై ప్రజా సహకారం అవసరమని ఉద్బోధించారు. మధ్య కలకత్తా ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన వేడొక బహిరంగ సభ జరిగింది.

త్రివేంద్రంలో కేరళ గవర్నర్ శ్రీ వి.వి. గిరి రిపబ్లిక్ పెరెడ్‌లో పాల్గొని దేశ సమగ్రతారక్షణకే ఎంత త్యాగమైనా గణనీయం కాదనీ ప్రతివారూ దేశరక్షణకు దీక్షాబద్ధులు కావాలనీ ఉద్బోధించారు.

రాజస్థాన్ గవర్నరు గురుముఖ్ నిహాల్ సింగ్ సెక్రటేరియట్ పెరెడ్ గ్రౌండ్సులో సైనిక వందనాన్ని స్వీకరించారు.

చండీగఢ్‌లో జరిగిన రిపబ్లిక్ ఉత్సవ విన్యాసాన్ని 80 వేల మంది పైగా తిలకించారు. చుట్టుపట్లనుండి అనేక గ్రామాల రైతులుకూడా విచ్చేశారు. గవర్నర్ శ్రీ ఎస్.వి. గాడ్గిల్ వందన స్వీకారం చేశారు.

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో గవర్నర్ శ్రీ హెచ్. వి. పాటస్కర్ గౌరవవందనము స్వీకరించారు. విన్యాసములో పోలీసు పెన్షనర్లు, గజదొంగల బారినుండి కాపాడుకుంటున్న గ్రామరక్షక దళాలుకూడా పాల్గొన్నాయి.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ జీవరాజ్ మెహతా తదితర మంత్రులు నాయకత్వం వహించిన బ్రహ్మాండమైన ఊరేగింపును అహ్మదాబాద్‌లో గవర్నర్ మెహదినవాజ్‌జంగ్ తిలకించారు. వారు సైనిక విన్యాసములో గౌరవవందనముతూడా స్వీకరించారు.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రములో

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రమంతటా భారత రిపబ్లిక్ దినోత్సవము అత్యుత్సాహముతో నిర్వహించబడింది. చలిగాలి, చినుకులు ఉన్నప్పటికీ వేలాది ప్రజలు యీ ఉత్సవాల్ని తిలకించారు. శాంతిసైన్యం, కాశ్మీర్ మిలిషియా, పోలీసు, స్కౌట్ అండ్ గైడ్ బృందాలు పెరేడులో పాల్గొన్నాయి. శ్వేత కపోతాలు ఆకాశములోకి వదలబడి త్రివర్ణ పతాకము ఎగుర వేయబడిన అనంతరం ప్రధాని బక్షీగులాం మహమ్మద్ వందన స్వీకరము చేశారు.

ఇతర ప్రాంతాల్లో

రంగూన్‌లోని భారతీయులు వైభవోపేతంగా రిపబ్లిక్ దినోత్సవము జరుపుకున్నారు. భారత రాయబారి శ్రీ ఆర్. ఎస్. మణి ఇంట యీఉత్సవాలు జరిగాయి.

పెకింగులో జరిగిన భారత రిపబ్లిక్ దినోత్సవంలో పాల్గొన్నఏకైక విదేశీ ఉన్నతాధికారి చైనా విదేశాంగ మంత్రి అగు మార్షల్ చెన్‌యీ ఇండియా-చైనా స్నేహసంబంధాలకై తమ ప్రభుత్వము ఆహారం కృషి చేస్తుందన్నాడు పంచశీల సిద్ధాంతాన్ని కూడా ఆయన ఉగ్గడించాడు'

రష్యాప్రధాని నికిటా కృశ్చేవ్ నిన్న భారత ప్రధాని శ్రీ నెహ్రూకు రిపబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు పంపారు. ప్రపంచ శాంతి, నిరాయుధీకరణ, వలసరాజ్యాల నిర్మూలనకై ఇండియా కృషిని ఆయన ఉగ్గడించాడు. మాస్కో యూనివర్సిటీ అధ్వర్యాన జరిగిన ఒక ప్రత్యేకోత్సవంలో భారత రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ తదితరులు ఉపన్యసించారు.

చెన్నకేశవాపురంలో నాటక ప్రదర్శనలు

రేపాల, జనవరి 27

నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా చెన్నకేశవాపురం గ్రామములో సంక్రాంతి సందర్భంలో వైజ్ఞానిక మహాసభ, నాటక ప్రదర్శనలు జరిగాయి. మహాసభకు అధ్యక్షత వహించిన ప్రముఖనటుడు శ్రీ తేరాల సూర్యనారాయణశర్మ మాట్లాడుతూ గ్రామాల్లో నాటక ప్రదర్శనలు ఇవ్వడానికి వున్న సాధక బాధకాలను వివరించారు.

ఈనాడు గ్రామాల్లో నాటక ప్రదర్శన లివ్వవలసిన అవశ్యకతను గూర్చి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సభ్యుడు శ్రీ కె. యల్. నరసింహారావు, గ్రామంలోని యువకులంతా నాటక సమాజాన్ని నిర్వహించడంలో వుండే ప్రయోజనాన్ని గూర్చి జనతా కళామండలి సభ్యుడు శ్రీ కె. వి. ప్రసాద్ తమ ఉపన్యాసాల్లో తెలిపారు. శ్రీ పి. వరకు రామయ్య వందన సమర్పణంతో సభ ముగిసింది.

మహాసభ అనంతరం రేపాల గ్రామ వెలుగు నాట్య, మండలివారు శ్రీ కె. యల్. నరసింహారావు వ్రాసిన "తొలకరి" నాటికనూ, స్థానిక నాట్యమండలివారు శ్రీ కొడాలి గోపాలరావు, వ్రాసిన "దొంగవీరుడు" నాటకాన్ని ప్రదర్శించారు.

శ్రీయుతులు అన్నాగణ్ణల రామమోహన శర్మ, వేముల నరసింహం సంగీతం నిర్వహించారు.

నాట్య మండలివారి కోరికపై శ్రీ తేరాల సూర్యనారాయణ శర్మ "దత్తాత్రేయుని చరిత్ర" హరికథ చెప్పారు. ఈ కార్యక్రమాలకు చుట్టుప్రక్కగ్రామాలనుండి వేలాది ప్రజలు వచ్చారు.

(ఒ.వి.)

రాజధానిలో రాణికి ఘనస్వాగతం

192 సినిమా హాలులలో వార్తాచిత్రం ప్రదర్శన

బొంబాయి, జనవరి 27

న్యూఢిల్లీకి రాణి ఆగమనాన్ని గురించిన వార్తాచిత్రం జనవరి 27 వ తేదీ శుక్రవారంనుంచి దేశములోని 192 సినిమాహాలులలో ప్రదర్శించబడుతున్నది. ఇన్ని సినిమాహాలులలో ఒక వార్తాచిత్రాన్ని ఒక్కసారి ప్రదర్శించడం అపూర్వమైన విషయం.

ఈవార్తాచిత్రాన్ని ఫిల్ముడివిజన్ వారు తయారు చేశారు; విమానాశ్రయంలో రాణికి ఎడింబరో ప్రభువుకు ఇచ్చిన హార్దికమయిన స్వాగతాన్ని ఈచిత్రంలో చూడవచ్చును. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఆమెకు ఎదురేగి స్వాగతం ఇవ్వడం. ఉపరాష్ట్రపతి డాక్టరురాధాకృష్ణన్‌కు ప్రధానమంత్రి నెహ్రూకు రాజధానిలోని విదేశరాయబారులకు ఆమెను పరిచయం చేయడం, త్రివిధదళాల గౌరవవిన్యాసం ఈమొదలయినవాటికిసంబంధించిన దృశ్యాలుకూడా అందులోఉన్నాయి. రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ స్వాగతోపన్యాసానికి రాణి ప్రత్యుత్తరము ఇచ్చే ఘట్టాన్ని కూడా ఇందులో చిత్రించారు. రాష్ట్రపతి, రాణిగార్ల సంభాషణ భాగాలు కూడా చేర్చారు; సలాంఛనముగా రాష్ట్రపతి భవనానికి రాణి ఊరేగుతూ రావడం. దారికిరువైపులా 12 మైళ్ళ పొడవునా జనం జాతరులుతీరి జాట పక్కలనుంచి, మిద్దెలమీద నుంచి, ఇంటి కప్పుల మీదినుంచి జయజయధ్వానాలుచేయడం,ఇందులో చూడవచ్చును. ట్రాంబేలో కెనడా—ఇండియా రియాక్టరుకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవం జరపడం ఢిల్లీలో జాతీయ అభివృద్ధి మండలి సమావేశం భోపాలులో భారతీయరోడ్ల కాంగ్రెస్ మహాసభ దృశ్యాలుకూడా ఈవార్తాచిత్రంలో ఉన్నాయి.

మద్రాసులో ఇండియా పాకిస్తాన్‌ల నాల్గవ క్రికెట్ టెస్టు, లక్నోలో అఖిలభారత వాలీబాల్ ఛాంపియన్ షిప్ ఫైనల్సు దృశ్యాలు కూడా దీనిలో చూడవచ్చును.

వైద్యకళాశాలలలో ఆయుర్వేద శాఖలు

పరిశోధనామండలి సమావేశంలో ఆరోగ్యశాఖకార్యదర్శి ప్రసంగం

న్యూఢిల్లీ, జన 27

ముమ్మందుగా 8 వైద్య కళాశాలలలో ఆయుర్వేదశాఖలను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ బి ఆర్. టాండన్ ఇటీవల ఆయుర్వేదపరిశోధనామండలితృతీయ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. ఆయా ఆయు ర్వేద డిపార్టుమెంటులకు ఆయుర్వేదప్రొఫెసర్లు అధిపత్యం వహిస్తారనీ, ఈ ఆయుర్వేద ప్రొఫెసర్లు వైద్య కళాశాలలలోని ఇంటర్నీలకు 8 నెలల పాటు ఆయుర్వేద సూత్రాలను ఆయుర్వేద వైద్య పద్ధతులనూ బోధించడానికీ, పరిశోధనలు చేయడానికీ, ఇక్కడ కొన్ని పడకలు కూడా కేటాయించబడతాయనీ ఆయన వెల్లడించారు.

"సుశ్రుత సంహితను", వాగ్భటుని "అష్టాంగ హృదయ"ను ఇంగ్లీషు హిందీలలోకి యథాతథంగా అనువదింపజేయాలనే ప్రతిపాదనను ఆరోగ్య మంత్రిత్వశాఖ ఆమోదించినట్లు శ్రీ టాండన్ చెప్పారు. ఒకసంవత్సరంలో ఈపని పూర్తిచేసి చౌకప్రతులను ప్రజలకు అందించడానికి వీలు పడుతుందని చెప్పారు. మండలి విద్యాఉపసంఘం సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, ఆయుర్వేద ఔషధ ఉపసంఘం నివేదిక ప్రయోజనకరంగా ఉందనీ, ప్రాథమిక కృషి అంతా త్వరలో పూర్తిఅయితే, ఆయుర్వేద ఔషధాల తయారీకి కట్టుదిట్టమైన ప్రమాణాలను రూపొందించడానికి వీలు అవుతుందనీ అన్నారు

దేశీయవైద్యవిధానాలసలహాబారు డాక్టరు సి. ద్వారకనాథ్ ప్రసంగిస్తూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల క్రింద నిర్మూలించదలచిన వ్యాధులనుగురించి చర్చించి ఉభయ విధానాలలో వాటికి సూచించిన చికిత్సా ప్రక్రియలను సమన్వయపరచగలందులకై ఆయుర్వేద ఆధునిక వైద్య విధానాలలో నిపుణులైనవారిని సమావేశపరచాలని నిశ్చయించ

భారత రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాల విశేషాలు

న్యూఢిల్లీ, జనవరి 27

భారత రాజధానిలో యీనెల 26 వ తేదీన జరిగిన రి. రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా అనేక ప్రత్యేక ఆకర్షణలు ఏర్పాటుచేశారు.

టాల్కటోర ఉద్యాన వనంలో యిప్పటికప్పుడే దేశంనాలుగుమూలల నుంచి సుమారు 800 మంది జానపద నర్తకులు శిబిరాలు వేసుకునివున్నారు. జనవరి 27, 23 తేదీలలో జరుగుతున్న జాతీయ జానపద నృత్యోత్సవంలో పాల్గొనడానికి వీరు నిత్యా కృషి చేశారు. ఈ ఉత్సవంలో విశేషం కేవలము మహిళలే పాల్గొనడం. ఆంధ్రప్రదేశ్ నుంచి లంబాడీ నృత్య బృందం పాల్గొంటున్నారు. అస్సాం నుంచి వెదుళ్ళ నృత్యం, రాజస్థాన్ నుంచి ఘేర్ - ఘుమార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ నుంచి గజాన్ - ఇలానే వివిధ రాష్ట్రాలనుంచి నృత్య బృందాలు తమ తమ రాష్ట్రాల జానపద నృత్య ప్రత్యేకతను వెల్లడించే నృత్యాలు ప్రదర్శించబోతున్నారు.

మరొకవిశేషం జనవరి 25వ తేదీన సాయంత్రం 6 గంటలకు కొత్తఢిల్లీ ఆకాశవాణి భవనంలో జరిగిన అఖిలభారతీయ కవిసభ. ఈ సభలో దేశములోని వివిధ ప్రాంతాల కవులు పాల్గొంటున్నారు. ఆయా కవులు తాముచేసిన కవితా విశేషాన్ని ముందు తమ భాషలో చదివారు. తరువాత దీనిఅనువాదం ఇతర భాషలలో వినిపించారు. ఆయా ప్రాంతీయ రేడియో కేంద్రాలనుంచిఆయాభాషల్లో అనువాదాలుప్రసారమైనాయి.

మూడవ ప్రత్యేకాకర్షణ రిపబ్లిక్ డే నాడు భారత రాజధాని నగరంలో ప్రతిఏటా ప్రదర్శించే సంస్కృతి శకట ప్రదర్శనానికి సంబంధించినది. ఈసడు వీటిలో ఐకటి కేవల మూలాలకోసం ఉద్దేశించారు. "తమాషా సంత" అన్నపేరుతో వుండే ఈ శకటానికి మధ్యభాగంలో ఒకపెద్దబొమ్మ ఏనుగు తొండంతో వందనం చేస్తూ, చెవులుఆడిస్తూ వుంది. దీని చుట్టూ ముగ్గురు విదూషకులు. వీరిలో ఒకరు పది అడుగులఎత్తు, ఆడుతూ పాడుతూ వున్నాడు. మరొకడు చేతులమీద నడుస్తూ వున్నాడు. మూడో బఫూన్ ఒక పెద్ద గొరిల్లాకోతిని వెలుగుబంటిని అదుపులో వుంచుతూ వున్నాడు. ఈ రెండు జంతువులు ఒకదాన్ని ఒకటి తరుముతూ వుంటాయి. కాగా యీ సర్కసునంతటినీ పైపైన చూస్తూ చేతితో కొరడా పట్టుకొని ఒక అమ్మాయి వుంది. ఈ బండిని ఒక స్టీం ఇంజనుద్వారా నడిపారు.

సంస్కృతి శకట ప్రదర్శనం చివరి భాగంలో రాష్ట్రపతికి వందనం చేసి ముందుకు వెళ్ళిన ఉత్తరక్షణం ఆకాశంలో 75 జెట్ విమానాలు వందన విన్యాసం జరుపుతూ ఎగిరిపోయాయి.

ఈయేటి ఉత్సవాల మరొక చెప్పతగ్గ విశేషం ఆలిండియా రేడియో శాఖకు టెలివిజన్ యూనిట్ యీ ప్రదర్శనాన్నంతటిని టెలివిజన్ ద్వారాఢిల్లీనగరంచుట్టుపట్లప్రజానీకం నీకం చూడడానికి యేర్పాట్లు చేయడం, నగరం చుట్టూ మొత్తం 60 కేంద్రాలు, కొన్నిచోట్ల గ్రామాలలో కూడా టెలివిజన్ తెరలతో కూడా ఏర్పాటుచేశారు. వీటిద్వారా రాజధాని నగరవాసులు నగర మధ్యంలో వేమి యితరచోట్లనేమి, జరుగుతున్న ఉత్సవ విశేషాలను తమ స్వస్థలాల నుండి కదలకుండా హాయిగా చూడగలిగారు.

సైకిలింగ్ టెస్టు ప్రదర్శనం

ఫిబ్రవరిలో యేర్పాటు

హైదరాబాదు, జన 27

కలకత్తాలో మార్చిలో జరుగనున్న నేషనల్ సైకిలింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు పాల్గొనుటకు వీలుగా వచ్చేనెలలో సైకిల్ పోటీ ప్రదర్శనాలు యేర్పాటు చేయబడినవి. దాని ద్వారా జట్టు సభ్యులను ఎంపిక చేసుకోవడం జరుగుతుంది అని రాష్ట్ర సైకిలింగ్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. రామస్వామి యిక్కడ ప్రకటించారు. 90 మైళ్ళు సైకిలు పందెం 5) మైళ్ళు సైకిల్ పందెం, సైకిలు కదలకుండా నిలుపుదల మొదలైనవి ఫిబ్రవరిలో యేర్పాటుచేసే యీ ప్రదర్శనంలో వుంటాయని ఆయన పేర్కొన్నారు.

విద్యాసంస్థలు సరస్వతీ దేవ్యాలయాలు

ఆత్మకూరు తాలూకా గ్రామాల్లో ముఖ్యమంత్రి పర్యటన విశేషాలు

మహబూబ్‌నగర్, జనవరి 27

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఆత్మకూరు తాలూకా గ్రామాలలో, యీనెల 20 న పర్యటించి ఈదిగువ పేర్కొన్న కార్యక్రమాలలో పాల్గొనటమేకాక ఆయా ప్రాంతాలలో జరిగిన సభలలో ప్రసంగించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఆయనవెంట జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి ఎం. ఎల్. సి. జిల్లాలోని ప్రముఖులు, అధికారులు వున్నారు

ముఖ్యమంత్రి ఆత్మకూరులోసమితి బ్లాకు కాలనీకి శంకుస్థాపన చేస్తూ బావుల మరమ్మత్తులు, స్కూళ్లు బావులు నిర్మించటం రోడ్లు వేయటం మొదలైనవి పంచాయతీలు, సమితులు చేయక ముందుచేయించబడతాయని వీటి నిర్వహణకై గత సంవత్సరంలో 50 లక్షల రూపాయలు పంచాయతీలకు కేటాయించటం జరిగిందన్నారు.

ఆత్మకూరు బ్లాక్ సమితి అధ్యక్షులు శ్రీమతి కృష్ణవేణమ్మ ముఖ్యమంత్రికి స్వాగత పత్రం అందచేశారు. తర్వాత పరిషత్ అధ్యక్షులు శ్రీరామచంద్రారెడ్డి శ్రీ డి. మురళీధరరెడ్డి ప్రసంగించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తర్వాత అమరచింత గ్రామానికిరాగా అక్కడి ప్రజలు ఆయనను పెద్ద పూలదండతో ఊరిలోకి తీసుకు వెళ్లారు. గ్రామంలో ముఖ్యమంత్రి విద్యా సంస్థ భవనానికి పునాదిరాయి వేశారు.

అనంతరం పంచాయతీబోర్డు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారాయన. ఈకార్యక్రమానికి జిల్లాపరిషత్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా సహకార మార్కెటింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ సయ్యద్ ఖాజామహబూబ్ హుసేన్ ప్రభృతులు పరిసరగ్రామాల నుంచివచ్చినప్రజానీకం పాల్గొన్నారు పదేండ్లనాడు శ్రీబూర్గుల రామకృష్ణ రావుచే (అయన ఇక్కడ ముఖ్యమంత్రిగా వుండగా) శంకుస్థాపనచేసిన విద్యాసంస్థ అదనపు భవనానికి ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య ప్రారంభోత్సవం చేస్తూ జిల్లా పరిషత్ నాలుగు లేక ఐదు గదుల నిర్మాణానికిపంచాయతీల సమన్వయ నిధినుంచి వెచ్చించగలదని చెప్పి విద్యా సంస్థలంటే సరస్వతీదేవాలయాలని, యీశ్వరుని దేవాలయాల కెంత విలువయిచ్చి దర్శిస్తున్నామో వీనికి కూడా అంతస్థాన మీయటం మానవుల కనీస ధర్మమని హితవొసంగారు. ఈకార్యక్రమానికి పరిషత్తు అధ్యక్షులు శ్రీరామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీహయగ్రీవాచారి తదితర శాసనసభ్యులు జిల్లాఅధికారులు అనధికారులు యిందుపాల్గొన్నారు.

శ్రీసంజీవయ్య సమితి బ్లాక్ లోని మహిళా మండలిని సందర్శించారు. ఈ సంస్థను సమితి అధ్యక్షురాలు శ్రీమతి జి. కృష్ణవేణమ్మ ఐచ్ఛికంగా దీనిని యిటీవల ప్రారంభించారని ముఖ్యమంత్రి విని మహిళలు గృహపర్యవేక్షణకు కావలసిన ఖర్చుకు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు వీలుగా స్త్రీలకు వృత్తులలోను గ్రామ పరిశ్రమలలోను శిక్షణ యిప్పించాలని సలహాయిచ్చారు. ఆయనయింకా మాట్లాడుతూ స్త్రీలు యింటి పనులలోనే లీనం కాకుండా బయటకువచ్చి అభ్యుదయ కార్యక్రమాలలో పాల్గొనాలని చెప్పి ప్రస్తుతం ఒక మహిళ గవర్నరుగాను, మరొకరు కలెక్టరుగాను నియుక్తులై వున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య తమ పర్యటనా కార్యక్రమంలో ఉండ్యాల్, వడ్డమాను దేవరకొండ గ్రామాలకు వెళ్ళారు.

ఉండ్యాల్ వడ్డమాను గ్రామాలలో జరిగిన బహిరంగసభలలో శ్రీ దామోదరం సంజీవయ్య ప్రసంగించారు. ఆయన దేవరకొండలో నూనె సంస్థకు ప్రారంభోత్సంచేస్తూ గ్రామాలలో నాగరికత పెంపొందినప్పటికీ అక్కడి పాతపద్ధతులను కట్టుబాట్లను అనుసరిస్తూనేవుండాలన్నారు. పల్లెలలోదొరికే దంపుడు బియ్యం మజ్జిగ విశేషమైన శక్తి యిస్తాయన్న అభిప్రాయాన్ని అక్కడ వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి ఈగ్రామం చేరటతో ఆయన పర్యటన ముగిసింది.

పురపాలక సంఘానికి రు. 20 లక్షల ప్రభుత్వ గ్రాంటు

లభింపచేయాలని శ్రీ బాబూరావు అభ్యర్థన

హైదరాబాదు, జన 27

హైదరాబాద్ పురపాలక సంఘం అధిక పౌరసౌకర్యాలు కలిగించుటకు వీలుగా ఇంతవరకు ప్రభుత్వము వివిధ మద్దుల క్రింద పురపాలక సంఘమున కిచ్చునట్టి రు. 20 లక్షల వార్షిక గ్రాంటును ఇవ్వాలని స్టాండింగ్ కమిటి అధ్యక్షులు శ్రీ ఎమ్. బాబూరావు మొన్న ప్రభుత్వము నభ్యర్థించారు.

1961-62 బడ్జెట్ ప్రతిపాదనలపై మాట్లాడుచు శ్రీ బాబూరావు పైవిధంగా అభ్యర్థించారు. కర్నూల్ అభివృద్ధికై ప్రత్యేకించబడినట్టి రు. 2 కోట్ల మిగులునుండి హైదరాబాదు నగరాభివృద్ధికై ఒక కోటి లభింపచేయాలని కూడ ఆయన కోరారు. హైదరాబాదు పురపాలక సంఘ కార్యాలయాలను ఒక అనువైన స్థలానికి మార్చవలసిన అవసరముందని శ్రీ బాబూరావు సూచించారు. మురికి పేటల నిర్మూలనకై తృతీయ ప్రణాళికలో పురపాలక సంఘమునకు కేంద్రము రు. 34 లక్షలు గ్రాంటు ఇచ్చినదని. రు. 1, 75, 000 గ్రాంటు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వగలదని, మురికి పేటల నిర్మూలన పథకము దశలవారిగా 3 దశలలో చేపట్టబడునని శ్రీ బాబూరావు తెలిపారు.

డ్రెయినేజి పన్నులో ఒక శాతము ఆస్తి పన్నులో 1 నుండి 3 శాతము అధికము చేయుట సమంజసమేనని శ్రీ బాబూరావు చెప్పగా ఆయన తర్వాత మాట్లాడిన శ్రీ నయాముతుల్లా సూఫి డ్రెయినేజి పన్ను లో అధికము చేయబడకూడదని వాదించారు పిమ్మట సభ వాయిదాపడింది.

సిర్పూర్ కార్మికుల గుండాగిరి

7 గురి అరెస్టు

హైదరాబాదు, జన 27

సిర్పూర్ కార్మికుల పురాతన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ గణపత్ దూబెపై చేయి చేసికొన్నారని సిర్పూర్-కాగజ్ నగర్ పోలీస్ 7 గురు వ్యక్తులను నిర్బంధించినట్లు ఇచటికి సమాచారమందినది.

సిర్పూర్ పనిచేయునట్టి ఉత్తర భారతానికి చెందిన "భయ్యా"లలో రెండు కక్షలున్నవని; అందధిక సంఖ్యాకులు కార్మికుల నూతన సంఘాన్ని, పాలకవర్గమును బలపరచువారని, వారికి శ్రీ దూబెపై క్రోధముండి జనవరి 23 న సిర్‌సిల్క్ కాలనీలో పడవేసి కొట్టారని, ఈ సమాచార మందినవెంటనే పోలీస్ 7 గురిని నిర్బంధించినదని తెలిసింది. శ్రీ దూబె ప్రస్తుతం వరంగల్ లో చికిత్స పొందుచున్నాడట. సిర్పూర్ లో 144 వ సెక్షన్ అమలులో ఉంది. పరిస్థితులు అదుపులోకి వచ్చినవని కూడ ఇచటికి సమాచారమందినది.

డా॥ ఎన్. రాంలాల్

డి. పి. ఐ. గా కూడా పనిచేస్తుంటారట

హైదరాబాద్, జన 27

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టర్ డా॥ ఎన్. రాంలాల్ ఆంధ్ర యూనివర్సిటీ ఉపాధ్యక్షులుగాకూడా భార్జీ తీసుకున్నారు. ఆయన20వ తేదీన వాల్తేరు వెళ్ళారు. డా॥ రాంలాల్ ఆంధ్ర యూనివర్సిటీకి శాశ్వత ఉపాధ్యక్షుని నియామకం జరిగేవరకూ విద్యాశాఖ డైరెక్టరుగానేకాక ఆంధ్ర యూనివర్సిటీ ఉపాధ్యక్షులుగాకూడా పనిచేస్తుంటారు. యూనివర్సిటీ చట్టం ప్రకారం ఉపాధ్యక్షుడో కాకు సెనేటు పంపే ముగ్గురిపేర్లలో ఒకర్ని గవర్నరు ఎంపిక చేయాల్సి ఉంది.

ఏదులాబాదు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెసు గెల్పు

ఏదులాబాద్, జనవరి 27

ఏదులాబాద్ గ్రామ పంచాయతీ ఎన్నికలు 20వ తేదీన జరిగినవి మొత్తము పదిసీట్లకు ఏడుసీట్లు పోటీ లేకుండా ఎన్నుకోబడినవి: కె. సుదర్శనము, చీకోటి భిక్షపతి, తమ్మిశెట్టి నారాయణ, మాదిరెడ్డిసర్పింహ్మారెడ్డి, కర్ణము చన్నయ్య, బి. సాయులు, మాసాల రాజయ్య, (హరిజన్)లు పోటీలేకుండా ఎన్నికకాగా కె. వరకు రాములు, సురోజి సుదర్శనము, కె. వెంకటయ్య పోటీలో గెలుపొందగలిగారు. వీరందరూ కాంగ్రెసువారే.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

ఆదివారం జనవరి 29

406.4 మీ (740 కిలోసై)

ఉ. 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తెలుగు వార్తలు, 7-15 "అమరవాణి" సంస్కృత కార్యక్రమం(విజయవాడ నుం. రిలే) 7-30మాపటి: సితార్; 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ట్యూన్స్, 8-35 సుబర్ధ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 "బచ్చోంకేలియే" పిల్లలకు (ఉర్దూ), 9-30 మాపటి: సితార్, 9-50 సుగమ్ సంగీత్, 10-00హిందూస్థానికాస్త్రీయ సంగీతం, 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము, లోక సభలో జరిగే విశేషాలు ప్రసంగము, మీరు కోరినపాటలు జీవనజ్యోతి: ఒక అనాథస్త్రీగాథ ఇష్టాగోష్ఠి, పంగళం. 1-45 విరామ సంగీతం, 1-50 తెలుగు వార్తలు, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల విహారం 3-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-0 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగర వాణి" కొత్తకోవెల సంగీత రూపకము రచన: డి. వి. కృష్ణశాస్త్రి, 7-00 తెలుగు వార్తలు, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 రేడియోన్యూస్ రీల్, 8-40 సితార్, 8-45 మీరా బెన్జ్:ఖయాల్ దుర్గతుమ్రీ, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీనుండి రిలే). 9-45 మాపటి: సితార్, 10-00 మీరాబెర్జీ: ఖయాల్ దుర్గ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు -బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వత్తె, 8-45 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి, 9-30 ప్రసార సమాప్తి.

30.86మీ(9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వత్తె, 2-10 డి. కె. పట్టమ్మాళ్, 2-20 హైదరాబాదు ఎ వత్తె, 3-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వత్తె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, వెంకటగిరి డాక్యుమెంటరీ చిత్రం ప్రకటనలు, వాతావరణము 7-00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, ఫిల్మ్‌గీతం, రబీఉద్యమం: రెండవపంట వరి ప్రాధాన్యం ప్రసంగము, 7-30 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి, 8-00 హైదరాబాదు ఎవత్తె, 9-15 లయవిన్యాసం, 9-30 హైదరాబాద్ ఎవత్తె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని: 7-00 తెలుగు వార్తలు, 7-15 అమరవాణి సంస్కృత కార్యక్రమం సత్యాద్రోపదీ సంవాదం, సత్యభామ ద్రోపదిని చూచుటకు వెళ్ళినప్పుడు జరిగిన సంభాషణ భారతారణ్య పర్వమునుండి రచన: పి. లక్ష్మీకాంతం, 7-30 త్యాగరాజ కృతి సమాన్నాయం: ఎం.వి. రమణమూర్తి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి చిన్నపిల్లల కార్యక్రమము, 9-00ప్రసారసమాప్తి.

మ॥ 12-30 రుద్రరాజు సుబ్బరాజు 1.00 పాలఘాట్ టి. ఎస్. మణి అయ్యర్: మృదంగం, 1-30 ఘంటసాల, 1-50 తెలుగు వార్తలు, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయ కుశలోపరి, 7-45 లలిత సంగీతము, 8-00 కె.పి. శివానందం, సి. ఆర్. శారద: వీణ, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 కె.పి శివానందం, సి.ఆర్. శారద: వీణ, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం, 9-30 ఢిల్లీనుండిరిలే, 9-45 శాస్త్రీయ సంగీతం, 10-00 రుద్రరాజు సుబ్బరాజు, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

ఎవరెస్టు శిఖరారోహణ: భారతజట్టు ప్రయత్నం

రాణికి పుస్తకం బహూకరణ

న్యూఢిల్లీ, జన 27

ఎవరెస్టును అధిరోహించడానికి, తొలి భారతీయ బృందంచేసిన ప్రయత్నంగురించి ఆ బృందం నాయకుడు బ్రిగేడియర్ గ్యాన్‌సింగ్ "ఎవరెస్టు ఆకర్షణ" అనేపేరుతో వ్రాసిన పుస్తకాన్ని రేడియోసమాచార మంత్రిత్వశాఖ ప్రచురణల విభాగంవారు ఈ వారంలో విడుదలచేశారు. ఎవరెస్టు విజేత టెన్సింగ్ వారేక్ జనవరి 25వ తేదీన ఈపుస్తకాన్ని రాణిఎలిజబెత్‌కు బహూకరించారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఈ పుస్తకానికి వ్రాసిన ఉపోద్ఘాతంలో ఈ సాహసయాత్రనుకలిసి కట్టుగా సాగించిన భారతీయబృందం సౌభ్రాతృభావం, వారు ఎదుర్కొని అధిగమించిన ప్రమాదాలు, శాంతివాతావరణాలకు ఉన్నతశిఖరాలతో పర్వతాలతో వారికి లభించిన ఆత్మీయతాభావం-దీనికి సంబంధించిన ఈగాథ ఆసక్తితో వినదగినట్టిది అని ఉద్ఘాటించారు.

వాణిజ్య వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్ గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జనవరి 27

(క్వింటల్ ధరలు)

వానకరాలు	52-00	54-50
గర్కలు	45-00	48-00
పాలకుర్లు	52-00	54-00
24 నంబర్లు	62-00	66-50
బంగారుతీగెలు	62-00	66-50
గుజ్జలు	53 00	54-50
గొట్టెబియ్యం	45-00	47-00
కుసుమబియ్యం	58-00	58-50
దొడ్డుబియ్యం	50-00	52-50
వెంబర్లు గో॥	53-00	56-00
సాంబర్లు	68-00	70-50
కొత్తసాంబర్లు	57-00	61-50
నూకలు	31-00	39-00
వరంగల్ సాం. పా॥	72-00	73-50
బన్సి గోధుమలు	52-00	57-00
కుస్మలు	62-50	65-00
కందులు పెద్దవి	38-00	40-00
కందులు చిన్నవి	38 50	37-00
మినుములు	50-00	53-50
పెసలు	44-00	45-50
తెల్లం గో॥	32-00	38 00
పెసర్లు గో॥	50-00	53-00
తెల్లజొన్నలు	43-00	46-00
పచ్చజొన్నలు	30-00	32-50
మిరపకాయలు	80-00	145-00
పసుపు	97-00	104-00
ఉల్లిగడ్డ గో॥	15-00	21-50
చింతపండు గో॥	58-00	80-00
నల్ల వులువలు	81-00	81-75
తెల్లనువ్వులు	180-00	189-00
పల్లీలు	85-00	89-00
పెద్ద కందిపప్పు	58-00	60-00
చిన్న కందిపప్పు	48-00	50-00
పెసరపప్పు	60-00	61-00
పెసరపప్పు	63-00	64-00
మినుపపప్పు	64-00	65-00
ఆముదాలు	63-00	66-00
లంకపిండి	41-00	42-00
ఇలాతిచాన చి॥ 18	74-00	80-00
యెర్రనువ్వులు	125-00	129-00
యెర్ర బొల్లర్లు	49-50	51-00
అల్లం	50-00	55-00
యెల్లిగడ్డ	80-50	50-50
పల్కునూనె	197-50	
ధనియాలు	70-00	90-00
పల్లికాయలు	64-00	67-00
శర్కరతిగోదుమలు		
లంకపప్పులు	39-00	
యెర్రగోధుమలు	42-00	46-00
ఆలుగడ్డ		
పత్తిగింజలు		

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు వంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

మైసూరులో జావామోటారు సైకిళ్ళ ఉత్పత్తి

మైసూరు, జనవరి 27

జపోస్లవేకియా సంస్థల సహకారముతో ఇక్కడి ఒక భారతీయ పారిశ్రామిక సంస్థ నేడు జావామోటారు సైకిళ్ళ ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ సంవత్సరము ఫిబ్రవరి మధ్య వరకల్లా 2.5 అశ్వశక్తిగల ఈమోటారు సైకిళ్లు అమ్మకానికి పెట్టబడగలవు. ఏటా దీనిలో 15 వేల మోటారు సైకిళ్ళు 3 రకాలవి 2.5,1.75,.5 అశ్వశక్తి గలవి ఉత్పత్తి చేయబడగలవు.

వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయోద్యోగి కుమారుని మృతి

వాషింగ్టన్, జన 27

వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయంలో అసిస్టెంట్ కమర్షియల్ అటాచీగా పనిచేస్తున్న హెచ్. హెచ్. అహుజా కుమారుడు ఘాన్‌సిన్ అహుజా (18) అతని పడకగదిలో ఉరివేయబడి చనిపోయాడు. ఈ సంఘటన జరిగిన రోజున అతని తండ్రి న్యూయార్కుకు వెళ్ళి ఉన్నాడు.

నేటి రాత్రి నేటి రాత్రి

ఇంటికి వెలుగు నిచ్చునది ఇల్లాలే!
గృహిణిలేని గృహము నివాస యోగ్యము కాదు.
ప్రేక్షకులచే అత్యద్భుతముగా పొగడబడుచున్న
ఉత్తమ సాంఘిక కథా వస్తువు.

ఆర్. ఆర్. పిక్చర్స్:

* ఇంటికి దీపం ఇల్లాలే *

(తెలుగు)

తా॥ ఎస్. టి. రామారావు, బి. సరోజ, జగ్గయ్య, ఇ. వి. సరోజ, రేలంగి, గిరిజ, మాలతి, రమణారెడ్డి, కన్నాంబ, నాగయ్య.

సాగర్ అజంతా రామా

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

సాగర్ మరియు అజంతాలలో మొదటి వారమంతా ప్రతి రోజు సా॥ 2-15 గం. ప్రత్యేక మ్యాటినీలు.

(Trupix) —విజయ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

రాధికా చిత్రావారి

తూ నహీం బార్ సహీ

తా: ప్రదీప్‌కుమార్, కుమ్ కుమ్, నిషి, మినోముంతాజ్, హెలెన్, మురద్, అన్వర్ హుస్సేన్, షకీల్ నుమాని.

దిల్‌షాద్ హైదరాబాదు — మినర్వా సికింద్రాబాదు

నేడు, రేపు: 4 ఆటలు: 12-0, 3-15, 6-15, 9-30.

నేడు, రేపు: 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

(ముందుగా మీ సీట్లను రిజర్వు చేసుకోండి)

(Nima) — దిల్‌షాద్ విడుదల.

విజయవంతమైన 6 వ సంయుక్త వారము

ఎ. వి. ఎమ్స్. సాంఘికచిత్రము

బిందా

(హిందీ)

తా॥ బాలరాజ్ సహాని, పద్మిని, జగ్‌దీప్, డేవిడ్, విజయచౌదరి, ఓం ప్రకాష్, మినోముంతాజ్.

★

ప్రభాత్ హైదరాబాద్. — అలంకార్ సికింద్రాబాద్.

ఆటలు: 2-45, 6-15, 9-30.

(Bahar) —కర్నాటక్ ఫిలిమ్స్ లిమిటెడ్ విడుదల.

16 వ సంయుక్త వారము

విఠల్ ప్రొడక్షన్స్:

కనకదుర్గ పూజా మహిమ

(తెలుగు)

తా॥ కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల.

జగత్-సైదాబాద్ అమర్ టాకీస్-చిల్కలగూడ

ఆటలు: 2-30, 6-0 మరియు 9-30.

8 వ వారము

ప్రభాత్ నిజామాబాద్. — కృష్ణా సూర్యాపేట్.

మరియు భవానీ టాకీస్-సికింద్రాబాద్.

—పూర్ణా విడుదల.

11 వ సంయుక్త వారము!

ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్: మా బాబు (తెలుగు)

రాహత్-ముషీరాబాదు. విజయలక్ష్మి-అమీర్‌పేట

ఆటలు: 2-45, 6-00 మరియు 9-30 గం॥

(Nima) —నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు పునః ప్రకటన

నీలువేయబడిన టెండర్లు రిజిస్టరు అయిన కంట్రాక్టర్లు గాని లేక పెద్ద కంపెనీల నుండి ఈ దిగువనుదాహరించిన పనులకొరకు తీసుకొనబడును.

నెం.	పని పేరు	టెండర్ పని సొమ్ము	కంట్రాక్టు పద్ధతి	కంట్రాక్టు డబ్బు	ధరావతు ఖరీదు	ఫారముల పూర్తి చేయు శాలము
1.	వరంగల్ జిల్లా మహబూబాబాద్‌లో బేసిక్ ట్రెయినింగ్ స్కూలు మరియు వసతి గృహ నిర్మాణము.	రు. 1,58,859/-	రు. రు. న. పై 3-టు 8972/-	12-24	12 మాసములు	

1. టెండర్లు ది॥ 11-2-1961 మధ్యాహ్నము గం॥ 3-00 తీసుకోబడి ఆదే దినము గం॥ 3-30 తెరువబడును.
2. టెండర్ల దస్తావేజు ఫారము వగైరాలు ది. 6-2-61 నుండి 10-2-61 వరకు ఆఫీసు పనిచేయు కాలములో (సెలవుదినములు మినహా) పొందవచ్చును. ఇట్టి డబ్బు బ్యాంక్ లేక ట్రెజరీ చాలాను ద్వారా కట్టవలయును.
3. ఇన్‌కమ్‌ట్యాక్సు సేల్సుట్యాక్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండర్లు దాఖలు చేయవచ్చును.
4. ఎం. డి. యస్. యస్. మరియు ఇండియన్ స్టాండర్డుకోడ్ ఆఫ్ ప్రాక్టీస్ ననుసరించి పని పూర్తిచేయవలయును.
5. టెండర్ దాఖలుచేయు ఫర్మ్‌లు తమరు పూర్తిచేసిన పనుల లిస్టు దాఖలు చేయవలయును.
6. పోస్టుద్వారా టెండర్ ఫారములు తెప్పించుకొనదలచినవారు పోస్టలు చార్జీలు దరఖాస్తువెంట ముందుగానే పంపవలెను. సకాలములో టెండర్ ఫారములు ఏ కారణము వల్లనైనను చేరనియెడల ఆ బాధ్యత డిపార్టుమెంటుపై నుండదు.

సం॥ పి. చందర్ రావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్.

నెప్పులు, బాధలు
జ్వరగుణములు
ఇన్‌ఫ్లూయెంజానుండి
క్షేమంగాను, నిశ్చింతగాను
సత్వరంగాను
విముక్తిపొందుటకు

అల్సిడ్

మాత్రలను సేవించండి



బెంగాల్ ఇమ్యూనిటీ కంపెని లిమిటెడ్ కలకత్తా-13

నగర వార్తలు

భారత ఉన్నతి పాఠశాలలో సుభాష్ జయంతి

భారత ఉన్నతి పాఠశాల బాల సంఘము ఆధ్వర్యాన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినోత్సవము 28 వ తేదీన శ్రీ రాంగోపాల్ రెడ్డి (ప్రిసైడింగ్, ఆఫీసర్, నిజాం సుగర్ ఫ్యాక్టరీ) అధ్యక్షతన జరిగినది.

కార్యక్రమము వందేమాతరముతో మొదలైనది. పాఠశాల ముఖ్యమంత్రి శ్రీ జి. ఆర్. నర్సింగ్ రావు స్వాగతం తెలిపారు. శ్రీ కేశరి హనుమాను (డైరెక్టర్ సోషియల్ ఎజ్యుకేషను) నేతాజీ జీవిత చరిత్ర గురించి వివరించారు. శ్రీ వి. బాలాజి (పాఠశాల ఉపమంత్రి) బాల సంఘపు కార్యదర్శి; ఉపాధ్యక్షులు గూడ సుభాష్ చరిత్రగురించి వ్యాసాలు చదివారు. తర్వాత సాంస్కృతిక కార్యక్రమములో సుభాష్ జీవిత చరిత్రను సంగీత రూపకముగా శ్రీ టి. వెంకట నర్సయ్య మున్నగు వారు వినిపించారు. పాఠశాల సాహిత్య మంత్రి శ్రీ ఎ. గోపాల్ రావు కృతజ్ఞతాభి వందనములతో కార్యక్రమము ముగిసింది.

వక్తృత్వ పోటీల ఫలితాలు

అమెచ్యూర్ వక్తల క్లబ్ ఆధ్వర్యాన నిన్న జరిగిన వక్తృత్వ పోటీలో పాయంకాల కళాశాల విద్యార్థి శ్రీ కుప్పురావు, న్యాయకళాశాల విద్యార్థి శ్రీ ఎస్. మేల్కొ చౌధరి ద్వితీయులుగా బహుమతులు పొందారు. ఈ పోటీలలో పాల్గొన్న మహిళలలో కుమారి కియాకు(మెడికల్ కాలేజి) ప్రథమ స్థానంలభించింది.

పోటీలలో విజయులైన వారికి గురువారం సెల 26 ఉదయం సుల్తాన్ బజారులోని వై. ఎం. ఐ. ఎస్. లో జరిగిన సభలో బహుమతి ప్రదానం చేయబడినది.

నేడే తనిఖీ

మదీనాబిల్డింగ్ లో పలగల మదీనాఆక్షన్ హాలులో రేపు వేలం జరుగును. మంచి ఫర్నిచర్, సోఫా సెట్లు, అలమారాలు, క్రాకరీ, కట్లరీ, క్యూరియాసిటీ, డెంక్ షీట్లు, తివాచీలు, రంగూన్ టేక్ వుడ్ దూలములు, తలుపులు, కిటికీలు, వాహనములు మరియు గృహాలంకరణ వస్తువులు గలవు.

మహమ్మద్ మహబూబ్, గవర్నమెంట్ & పబ్లిక్ ఆక్షనీర్స్ ప్రొప్రైటర్: మదీనాఆక్షన్ హాల్

హిందీ ప్రారంభిక పరీక్షలు

దక్షిణ భారత హిందీ ప్రచారసభ ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాషపరీక్షలు రాబోవు ఫిబ్రవరి 19 తేదీ ఆదివారమునాడు జరుగును. పరీక్షల తేదీలలో ఎలాంటి మార్పులేదు. ప్రవేశ పత్రములు "హాల్ టిక్కెట్లు" ఫిబ్రవరి పదవ తేదీలోపుగా ఆయా కేంద్ర వ్యవస్థాపకుల వద్దకు పంపబడగలవు. పరీక్షార్థులు తమ తమ ప్రవేశ పత్రములను ఆయా కేంద్ర సంచాలకులనుండి పొందగలరు.

బేగంపేట్ ఎరుకల సంఘము

బేగంపేట ఎరుకల సంఘ ఎన్నికలు శ్రీ పి. గండయ్య (తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘ ప్రధాన కార్యదర్శి) అధ్యక్షతన 26 వ తేదీన జరిగి ఈ క్రిందివారు ఎన్నుకోబడినారు:

అధ్యక్షులు కె. సాయులు, ఉపాధ్యక్షులు కె. మల్లేశ, ప్రధాన కార్యదర్శిగా ఎన్. ముత్యాలు, ఉపకార్యదర్శిగా బి. యెల్లయ్య, ద్రవ్య అధికారిగా ఎన్. ఎల్లయ్య, ఆడిటర్ గా ఎన్. పి. ముత్యాలు, కార్యాలయ కార్యదర్శులు కె. యెల్లయ్య, కె. గోపాల్ రావు. కార్యవర్గసభ్యులు: కె. నర్సింహ, కె. యెల్లయ్య, కె. గోపాల్ రావు, కె. పోషయ్య, పూడూరు పోగయ్య, మర్కాల నర్సింహ్మ, కెంబనరం గండయ్య, కెంబనరం పాపయ్య, కెంబనరం రామయ్య, కూరాకుల బాలయ్య, కెంబనరం పెద్దయ్య, కెంబనరం ఆగయ్య.

రాకపోకలు

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీమాడపాటి హనుమంతరావు జనవరి 27 వ తేదీ ఉదయం బయలుదేరి విజయవాడ వెళ్ళారు. తరువాత తిరుపతి, తిరుమలై కొండలు, గుంటూరు ఎర్రుపాలెం పర్యటించి ఫిబ్రవరి 1 న ఉదయం తిరిగి హైదరాబాదు చేరుకుంటారు.

విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు 26 వ రాత్రి బయలుదేరి కర్నూలు వెళ్ళారు. కడప కాటూరు, తిరుమలై, తిరుపతి, మద్రాసు, పుల్లం పేటలలో పర్యటించి ఫిబ్రవరి 2 వ సాయంత్రం విమానంలో హైదరాబాదుకు వస్తారు.

అహార, వ్యవసాయ కార్మికశాఖ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి జనవరి 27 న ఢిల్లీనుండి తిరిగివచ్చి వారు 29 వ తేదీ సాయంత్రం బయలుదేరి విమానంలో బొంబాయి వెడతారు. జనవరి 31 న ఉదయం హైదరాబాదు చేరుకుంటారు. బొంబాయి ప్రయాణానికి ముందు శ్రీరామచంద్రారెడ్డి 28 వ తేదీ మధ్యాహ్నం వరంగల్ జిల్లా జనగామ వెడతారు. సాయంత్రం స్థానిక నేత పనివారల యిండ్ల కాలనీ ప్రారంభోత్సవానికి హాజరై ఆదేరోజు రాత్రికి హైద్రాబాదుకు వస్తారు.

హిందీ అభ్యాసానికి ఇతోధిక సౌకర్యాలు

ఏటా 40,000 మంది ప్రభుత్వోద్యోగులకు శిక్షణ

న్యూఢిల్లీ, జన 27

దేశంలో ఏటా 40,000 మంది ప్రభుత్వోద్యోగులకు శిక్షణ యివ్వడానికి వీలుగా, హిందీ బోధనా సౌకర్యాలను అభివృద్ధి పరిచారు.

కొత్తగా ఏర్పాటు చేసిన 85 కేంద్రాలతో కలుపుకొని మొత్తం 91 హిందీ శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. అనేకమంది పార్టుటైము అధ్యాపకులను కూడా నియమించడం జరిగింది. మామూలు పనివేళలలోనే హిందీ అభ్యసించడానికి ప్రభుత్వోద్యోగులకు విరామం కల్పిస్తున్నారు. క్రిందటి నెలలో, 5,000 మంది పైచిలుకు ప్రభుత్వోద్యోగులు హిందీతరగతులకు హాజరయినారు. సుమారు మరో 15,000 మంది ఈ నెలలో చేరుతున్నారు. నిరుడు జరిగిన రెండు పరీక్షలకు మొత్తం 14,000 మంది అభ్యర్థులు హాజరైనారు.

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ అమలు జరుపుతున్న హిందీ బోధనా పథకం 1961 - 62 నాటికి 8 లక్షల మంది పైచిలుకు ప్రభుత్వోద్యోగులకు వర్తింపచేయబడగలదని తెలుస్తున్నది. ఇటీవల వరకు రైల్వేశాఖ ఈవిషయములో స్వంత కార్యక్రమం నిర్వహిస్తోంది. కాగా ఇప్పుడు వారుకూడా ఈ పథకంలోనే పాల్గొంటున్నారు.

ప్రభుత్వోద్యోగులనిమిత్తం ప్రబోధ్ ప్రవీణ్, ప్రాగ్య అనే మూడు రకాల తరగతులను నిర్వహిస్తున్నారు; ప్రతి తరగతి 9 నెలలపాటు నిర్వహించబడుతోంది. ఇంగ్లీషులో ఈబోధనాకార్యక్రమం సాగించబడుతోంది.

ప్రాథమిక తరగతి "ప్రబోధ్" దక్షిణ భారత దేశపు భాషలు గాని ఇంగ్లీషుగాని మాట్లాడే ఉద్యోగులకు ఉద్దేశించబడింది. ప్రవీణ్ రెండవ తరగతి: ఇది మరాఠి, గుజరాతీ, బెంగాలీ, అస్సామీ, లేదా వాటికి సన్నిహితమయిన ఇతర భాషలు మాట్లాడే ఉద్యోగులకోసం ఉద్దేశించబడినది. మూడవ తరగతి ప్రాగ్య మెట్రిక్యులేషన్ తో తుల్యమైనది. పంజాబీ, ఉర్దూ, కాశ్మీరీ, సింధీ, పుష్టు, లేదా వాటికి సన్నిహితమైన ఇతర భాషలు మాతృభాషగాగల ఉద్యోగులకోసం ఇది ఏర్పాటు చేయబడింది.

గత సంవత్సరం ప్రారంభములో న్యూఢిల్లీలో మొదటి హిందీ టైప్ రైటింగ్, స్టెనోగ్రఫీ శిక్షణ కేంద్రము ఏర్పాటు చేయబడింది. దరిమిలాను కలకత్తా, బొంబాయి, మద్రాసులలో కూడా మూడు శిక్షణ కేంద్రాలు ప్రారంభించబడ్డాయి.

క్రిందటి జూన్ నెలనాటికి సుమారు 200 మంది ఉద్యోగులు హిందీ టైపింగులో శిక్షణ పూర్తి చేసుకున్నారు; ప్రస్తుతం సుమారు 1,00 మంది ఈ శిక్షణ పొందుతున్నారు.

(మెదటి పేజి తరువాయి)

నగరాలలోని వివిధ కాలనీలలోను పూరిండ్ల సమీపాలలోను మూడు రంగుల జండా లెగురవేయబడినవి. ఈ కార్యక్రమాలను శ్రీ జి. వెంకటేశం శ్రీ యం. వెంకటస్వామి, యం. యం. హాషిమ్ నిర్వహించారు.

సికింద్రాబాద్ లోని స్వతంత్రపార్టీ కార్యాలయ ఆధ్వర్యాన రిపబ్లిక్ దినోత్సవం జరుపబడింది. ఈసందర్భంలో పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. గుప్తా త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి పిల్లలకు మిఠాయి పెట్టారు.

బాకారం యువజన గ్రంథాలయంలో రిపబ్లిక్ ఉత్సవసంస్థ అధ్యక్షులు శ్రీ బాలయ్య ఆధ్వర్యాన జండా ప్రతిష్ఠ మొదలైనవి జరుపబడినవి. ఈ సందర్భంలో నిర్వహించబడ్డ సంగీత, క్రీడా పోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానం చేయబడినది. పిల్లలకు మిఠాయి పంచబడింది.

వై. ఎం. ఐ. ఎస్. లో అమెచ్యూర్ వక్తల యాజమాన్యాన నిర్వహించబడిన గోష్ఠిలో భారతదేశంలో ప్రజాస్వామ్యం అనే అంశముపై జరిగిన చర్చకు డి. సూర్యనారాయణ స్వామి అధ్యక్షతవహించారు. శ్రీ పి. వి. రాజగోపాల్, డా॥ ఎన్. వి. తీర్థా తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి, ఆర్. బి. వి. ఆర్. ఆర్. కళాశాలలో జాతీయ జండా నెగురవేశారు.

కళాశాలల ప్రధాన అధ్యాపకురాలు శ్రీమతి ఇందిర సభికులకు స్వాగతం చెప్పారు. డిప్యూటి స్పీకర్ శ్రీమతి సదాలక్ష్మి చేసిన ప్రసంగంలో ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య అభివృద్ధికై ప్రతిఒక్కరు (తమ కర్తవ్యమును గుర్తించి) సేవ చేయుటకు ముందుకు రావాలని కోరారు. ఈ సంస్థలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు దేశసేవలో తమ విధ్యుక్త కర్తవ్యాన్ని నిర్వహించాలని సలహా యిచ్చారు.

హెచ్. యి. హెచ్ నిజాం స్వంత ఎస్టేట్ కు చెందిన మాజీ ఉద్యోగుల సంఘం ఉస్మాన్ నగర్, మలక్ పేట, మురళీధర బాగ్ లలో పెద్ద యెత్తున ఉత్సవ కార్యక్రమాలు జరిగాయి. మురళీధర బాగ్ వద్ద జరిగిన సభకు శాసన సభ్యులు శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహించారు. సభలో నిబ్బందికి గ్రాట్యూటీ, పెన్షన్ లు చెల్లింపులలో కోతలమలు జరుపబడుతున్నదని పనివారి డిమాండ్లను వివరిస్తూ చేసిన ప్రసంగాలలో పేర్కొనబడింది.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య జండా నెగురవేస్తూ రాష్ట్రప్రభుత్వం యీ సిబ్బంది యెదుర్కొంటున్న సమస్యలను గమనిస్తూనే వున్నదని, నిజాం నవాబు వీరి కోర్కెలను పరిశీలించి ఉపకారంచేస్తారని ఆశిస్తున్నానన్నారు. శాసనసభ్యురాలు శ్రీమతి రోడామిస్త్రీ శ్రీ జి. వెంకటస్వామి శ్రీ యం. యం. హాషీంలు సభలో ప్రసంగించారు.

దక్కన్ క్రానికల్ మేనేజింగ్, ఎడిటర్ శ్రీ కె. ఆర్. పట్టాభిరాం అధ్యక్షతన విముక్తులైనతైలు ఖైదీల సహాయ సంస్థ స్వంత కార్యాలయములో రిపబ్లిక్ దినోత్సవ సభ జరిపింది. సభాధ్యక్షులు శ్రీ పట్టాభిరామ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తూ ఉత్సవ ప్రాధాన్యతను గురించి వివరించి సంస్థ నిర్వాహకులు, సంక్షేమశాఖాధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. 25 రూపాయలు ఆయన సంస్థ నిధికి కానుకగా అందచేశారు. విముక్తులైన ఖైదీలు జాతీయ గీతాన్ని బ్యాండుపై ఆలాపించారు. విముక్త ఖైదీ శ్రీ పి ఎస్. రావు అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ పి. కృష్ణరావు సంస్థనిధులకు విరాళాలివ్వవలసిందని సభలో విజ్ఞప్తి చేశారు. సంస్థ కార్యదర్శి సంస్థ తరపున జరిగిన కృషిని సమీక్షిస్తూ ప్రసంగించారు సంక్షేమ శాఖాధికారికి శ్రీమతి అయేషాఫారూకి వందన సమర్పణ చేశారు.

గవర్నర్ విందు

రిపబ్లిక్ దినోత్సవాలు, రాష్ట్ర గవర్నర్ శ్రీ నవాజ్ దంపతులు సాయంత్రం జంట నగరాల పురప్రముఖులకు విందుచేయడంతో ముగింపునకు వచ్చాయి. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, మంత్రులు, విధానసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావు, పరిషత్తు అధ్యక్షులు మాడపాటి హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌ॥ పి. చంద్రారెడ్డి తదితర న్యాయమూర్తులు, మిలటరీ, సివిల్ అధికారులు, పార్లమెంటు, శాసనసభల సభ్యులు వివిధ రాజకీయ వర్గాలకు చెందిన ముఖ్యులు విందుకు హాజరైనవారిలో కలరు.

రాత్రి పౌరులు తమ నివాస గృహాలకు అందంగా విద్యుద్దీపాలంకరణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్ వర్క్స్ శాఖ
ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) కార్యాలయం,
ఆంధ్రప్రదేశ్ - హైదరాబాదు-4.

టెండర్ ప్రకటన

పని పేరు	అంచనా మొత్తం	కంట్రాక్టు మొత్తం	2½% డిపాజిటు	బయానా ధనం
	రు.	రు.	రు.	
తూర్పు గోదావరి జిల్లా కాకినాడ, రమణయ్యపేటలోని విశాఖపట్నం బి. ఎన్. ఎస్. డి. పి. బారక్స్ లో ఓవర్ హెడ్ లైన్స్ అమర్చడం	145275.00	122937.20	3,075.00	

పైన పేర్కొన్న పనికి సీలువేసిన టెండర్లు కావలెను. టెండర్లను దిగువ సంతకం చేసినవారు 1961 ఫిబ్రవరి 17 వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు స్వీకరిస్తారు. వాటిని అదేరోజు సాయంత్రం 3-30 గంటలకు ఆయన తెరుస్తారు.

టెండరుపట్టీల ప్రతులనూ, కంట్రాక్టు యొక్క ఇతర షరతులను, ప్రభుత్వ ట్రెజరీలో రు. 10.20 న. పై. ల మొత్తాన్ని "ప. వ. చెల్లింపులు-III. ఇతర చెల్లింపులు. ప. వ. శా. ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) డివిజను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాఖాకు వసూళ్ళు" అనేవద్దకు జమకట్టి, చలానాతీసుకొని దానిని హైదరాబాద్-4. రెడ్ హిల్స్ లోని ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) కార్యాలయం (నెం. 11-5-44) లో 1961 ఫిబ్రవరి 15 వ తేదీ సా॥ 5 గంటలలోపుగా ఏదైనా పనిరోజున ఆఫీసు వేళలలో దాఖలుచేసి పొందవచ్చును.

ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) డివిజనులో నమోదుకాని కంట్రాక్టర్లకు, వారు ఆంధ్రప్రదేశ్ లైసెన్సింగ్ బోర్డునుండి పొందిన ఎలక్ట్రికల్ కంట్రాక్టరు లైసెన్సుయొక్క నకలుపైన గెజిటెడ్ అధికారి సంతకం చేయించి దాఖలుచేస్తే వేగాని టెండర్ పట్టీల ప్రతులు విక్రయింపబడవు.

టెండరుదార్లందరూ, టెండరుపట్టీలకొరకు దరఖాస్తులు ఇచ్చేటప్పుడు ఆదాయపుపన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లను దాఖలు చేయాలి.

(సం.) ఎం. వి. సత్తార్,
ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) ఆంధ్రప్రదేశ్.

6 వ సంయుక్త వారము

దైనందిన జీవితంలోని సమస్యలు:
తనకి సంతానప్రాప్తి లేదని తలపోసి, అనాథను చేరదీసి పెంచుకున్నారు. అంతలో దైవం కనికరించి ఇల్లాలి కడుపు పండింది. దానితో ఆమెకు పెంపుడుబిడ్డ కంటకమైంది. అప్పుడు మాట నిలుకడగలభర్త ఏంచేయాలి? ఏంచేశాడు.

అన్నపూర్ణా వారి:

వెలుగు నీడలు

లో చూడండి.

దీపక్ ప్యారడైజ్

3 ఆటలు: 2-15 6-00, 9-30 గం॥
—నవయుగ రిలీజ్.

తపాలా కార్యాలయములలో

1-2-1961 నుండి మెట్రిక్ పద్ధతి

సవరింపబడిన కొన్ని ముఖ్యమైన పోస్టేజి రేట్లు దిగువ నుదాహరింపబడినవి:

స్వదేశి

ఉత్తరములు:
- మొదటి 15 గ్రాములకు 15 న. పై.
- అదనపు ప్రతి 15 గ్రాములకు 10 న. పై.

ప్యాకెట్లు:
- మొదటి 50 గ్రాములకు 8 న. పై.
- అదనపు ప్రతి 25 గ్రాములకు 8 న. పై.

పార్సిళ్లు:
- ప్రతి 400 గ్రాములు లేక కొంత భాగమునకు 50 న. పై.

ప్యాకెట్లకు ఏర్ సర్ చార్జి:
- ప్రతి 10 గ్రాములకు లేక కొంత భాగమునకు 4 న. పై.

విదేశి

ఉత్తరములు:
- మొదటి 20 గ్రాములకు 30 న. పై.
- అదనపు ప్రతి 20 గ్రాములకు 20 న. పై.

ముద్రితమైన విషయములకు:
- మొదటి 50 గ్రాములకు 12 న. పై.
- అదనపు ప్రతి 50 గ్రాములకు 6 న. పై.

వ్యాపార పత్రములు మరియు నమూనాలకు కనీసపు చార్జీలు 30 న. పై.

వివరములకు, ఇతర రేట్లకు ఏ పోస్టాఫీసులోనైన సంప్రదించండి.

తంతి, తపాలా శాఖ.

DA-60/661.

బోర్డు ఆఫ్ రెవెన్యూ (ఎక్సైజు) కార్యాలయం ఆంధ్రప్రదేశ్ హైద్రాబాద్.
సి. ఆర్. నెం. 882-ఎక్స్/61. బి. 5. 25-1-1961

ప్రకటన

విషయము - విప్పపూవు - 1960-61 (1870ఫ) సంవత్సరమునకు నారాయణగూడాలోని ప్రభుత్వ డిస్టిలరీ కామారెడ్డిలోని ఆల్కొహాల్ ఫ్యాక్టరీకి విప్పపూవు సరఫరాకు సంబంధించి.

ప్రభుత్వ సారాభట్టీలకై దిగువ ఉదాహరించిన జిల్లాల నుండి పేర్కొనబడిన మొత్తములో విప్పపూవు సరఫరాకు టెండర్లు కోరబడుచున్నవి. బోర్డాఫ్ రెవెన్యూ జాయింట్ సెక్రెటరీ (ఎక్సైజు నాంపల్లీరోడ్డు హైద్రాబాద్) కార్యాలయం పనిచేయు వేళ్ళలో 11-2-1961 వ తేదీ 12 గంటలలోగా సీల్డు టెండర్ల అందచేయవలెను. అతర్వాత వచ్చు టెండర్లు స్వీకరింపబడవు. ఆదేరోజు టెండరర్ల సమక్షంలో పగలు 12½ గంటలకు టెండర్లు పరిశీలింపబడగలవు. కామారెడ్డి (మెట్రాయిల్) లోని ప్రభుత్వ ఆల్కొహాల్ ఫ్యాక్టరీకి నిజామాబాద్ జిల్లానుండి విప్పపూవును సరఫరా చేయాలి. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, హైద్రాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలనుండి విప్పపూవును హైద్రాబాద్ నగరం నారాయణగూడాలోని ప్రభుత్వ డిస్టిలరీకి సరఫరాచేయాలి. బోర్డు ఆఫ్ రెవెన్యూ (ఎక్సైజు) కార్యాలయం మండి కార్యాలయము పనిచేసే ఏరోజయినా విప్పపూవు సరఫరా టెండర్ల అందచేయుటకు సంబంధించిన షరతుల వివరముల తెలుసుకొనవచ్చును.

జిల్లా పేరు	సరఫరా చేయవలసిన మొత్తం (ఖండీలలో)
1. నిజామాబాద్	6000
2. కరీంనగర్	1200
3. మెదక్	2500
4. హైద్రాబాద్	800
5. మహబూబ్ నగర్ (అచ్చంపేట తాలూకాలోని 88 పెంటలమినహా)	2000
6. ఆదిలాబాద్ (నిర్మల్ లక్సెట్టిపేట, చెన్నూరు, సిర్పూర్, భానాపూర్, ముధోల్ తాలూకాల మేరకు)	2500

(సం॥ సంయుక్త కార్యదర్శి)

సెంట్రల్ రెల్వే

ఈ దిగువ పనికై 15-2-1961 వ తేది 13-00 గంటలలోగా నిర్ణీత ఫారములపై టెండర్లు స్వీకరింపబడుతవి.

	పనికయ్యే ఉజ్జాయింపుఖర్చు	డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టు మనీ
లాలాగూడా ఆస్పత్రి- అనుబంధ సౌకర్యాలతో సహా 10 ఐసోలేషన్ పడకలనిర్మాణం (భవననిర్మాణము)	58,2 0/-	1500/-

పనిప్రారంభించుటకు ఉత్తర్వు అందిన తేదీలగాయతు 8 నెలలలోగా నిర్మాణమును పూర్తి చేయవలెను.

మిగతా వివరములు మరియు రు. 2 ఖరీదు చేసే టెండర్ ఫారములు డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాదునుండి పొందవచ్చును.

ప్రవేశరుసుము లేదు సదవకాశము

ఎగ్జిబిషన్ లోని

ఇన్ ఫెన్ యోన్

స్టాల్ వద్ద

షకీలా భాను భూపాలి ఖవాలీలు వినండి మరియు ట్రిస్టూజన్ అద్భుతహాస్యమునుచూచి ఆనందించండి!
ఒక సీసా ఇన్ ఫెన్ టోన్ కొని 1961 క్యాలెండర్ లో మీ ఫొటోను యిమిడ్చిపొందుట మరువకండి!

A. A.

ఎక్స్టెన్షన్ నోటీసు

నెం 44/TP 3 60-61 తేది 21-1-61
విషయము: టెండర్ నోటీసు
నెం. 37/TP 3/6 -61 ది. 12-12-60

హైద్రాబాద్- డామ్ సైట్ నుండి హాలియా నది వరకు (83/1 పూర్వపుమైళ్ళ లెక్కప్రకారము (లేక 85/0 కొత్తమైళ్ళ లెక్కప్రకారము) కలుపునట్టి నూతనరోడ్డుకు సిమెంట్ కాంక్రీట్ పేవ్ మెంట్ కొఱకు సీల్డు టెండర్ల కోరుటకు ఆఖరి తేదీని 6-2-1961 వరకు పొడిగించనైనది.

టెండరు షెడ్యూళ్ళును, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్పెషల్ డివిజన్, నాగార్జునసాగర్ డామ్, విజయపురి సౌత్, నుండి సెట్టుకు రు. 25.50 న. పై. చెల్లించిన 4-2-61 వరకు ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

కోపరేటివ్ సొసైటీల జూనియర్ & సీనియర్ ఇన్ స్పెక్టర్ల పదవుల రిక్రూట్ మెంట్ కొఱకు గ్రూప్ III సర్వీసుల (పి. యు. సి. స్థాయి) 1960 వ్రాతపరీక్షను హైద్రాబాద్ కేంద్రమున 6-2-1961 సోమవారము ఉ॥ 10-0 గం॥ నుండి ప్రారంభించబడును. పరీక్షా ప్రవేశమునకు మేమొరాండంను అభ్యర్థులకు తరువాత పంపించబడును.

6 వ సంయుక్త వారము

కమల్- హైద్రాబాద్ రాజేశ్వర్- సికింద్రాబాద్
ఆటలు: 2-0, 5-45 మరియు 9-30.
మరియు రాజరాజేశ్వరి- మంగల్ హనుమాన్- రాయ్ చూర్ సుందర్ - ఖమ్మం

Edited Printed and Published by N. Narotham Reddy M.A forthe Golkonda Publicaiton Ltd forthe Golkonda Printing Press Hyderbad (A. P.)